
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 24, జనవరి 2024 16 పేజీలు

## ఎన్నికలకు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలి



16లో... వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర ఎన్నికల అధికారులు

## నేడు మున్సిపల్ వైస్ చైర్మన్‌పై
# అవిశ్వాసం




16లో...

- క్యాంప్ రాజకీయాలలో అవిశ్వాసం కోరుతున్న కౌన్సిలర్లు
- తీర్మానం నెగ్గడం ఖాయమేనా..

హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త: హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌పై ఎట్టకేలకు అవిశ్వాస తీర్మానం పెట్టడానికి అనుమతి రావడంతో బుధవారం ఈ విషయంపై ఆర్డీవో అధ్యక్షతన ఓటింగ్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

## జాన్‌పహాడ్ దర్గా ఉర్సు
# ఉత్సవాలకు వేళాయె



2లో..


పాలకవీడు, ప్రభాతవార్త : మతసామరస్యానికి ప్రతీకగా జాన్‌పహాడ్ సైదులు దర్గా విరాజిల్లుతోంది. మండలంలోని జాన్‌పహాడ్ సైదులు దర్గాకు రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో సైతం ప్రత్యేక గుర్తింపు ఉంది. నేరేడుచర్ల మండల కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరం, పాలకవీడు మండల కేంద్రానికి 13 కిలోమీటర్ల దూరం, నల్లగొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రానికి 9 కిలోమీటర్ల దూరంలో ఈ దర్గా ఉంది. ముస్లింల దర్గా అయినా ఇక్కడికి 80 శాతం మంది హిందువులే వస్తుంటారు. జాన్‌పాక్ షహీద్ కాలక్రమేణా జాన్‌పాక్ సైదాగా, జాన్‌పహాడ్ సైదులుగా పేరొందారు. ఇక్కడ ఏటా జనవరి నెల చివరి శుక్రవారం రోజున ఉర్సు ఉత్సవాలు ప్రారంభమై మూడు రోజులు కొనసాగుతాయి.

25 నుండి 27 వరకు జాన్‌పహాడ్ ఉర్సు ఉత్సవాలు

తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తుల రాక

ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

## ప్రియమైన
# సన్న బియ్యం




2లో..

సామాన్యులపై మోయలేని భారం

దొడ్డు బియ్యంపై ఆసక్తి చూపని జనం

దిగుబడి తగ్గడంతో పెరిగిన సన్న బియ్యం ధరలు

ప్రభాతవార, సూర్యాపేట: ధరల పెరుగుదల ప్రజలపై రోజు రోజుకు అధిక భారాన్ని మోపుతుంది. మార్కెట్‌లో అన్ని రకాల ధరలు చుక్కలనంటడంతో సామాన్యుల జీవనం ఇబ్బందిగా మారింది. ధరలు పెరుగుతూ పోతున్నాయే తప్ప నియ ంత్రించే నాధుడే కరువయ్యారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం, మరో వైపు తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొనబోతే కొరివి అమ్మబోతే అడవి అన్న చందంగా పరిస్థితులు తయారయ్యాయి.



పంతంగి టోల్‌గేట్ వద్ద 90 కిలోల గంజాయి స్వాదీనం

8లో...

## రూ॥ 26 లక్షల విలువైన గంజాయి పట్టివేత

చౌటుప్పల్, ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా సోమవారం పక్కా సమాచారంతో మహేశ్వరం జోన్ ఎస్‌ఓటి పోలీసుల బృందం చౌటుప్పల్ పోలీసులతో కలిసి పంతంగి టోల్‌గేట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో 90 కిలోల ఎంగు గంజాతో వెళ్తున్న కారును అదుపులోకి తీసుకున్నారు.

# ప్రియమైన సన్న బియ్యం

(మొదటి పేజీ తరువాయి..)

ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు నింగినంటిన సంగతి తెలిసిందే. సామాన్యులు నూనె, కందిపప్పు, చింతపండు, వివిధ రకాల రవ్వలు కొనుగోలు చేసుకోలేని పరిస్థితి. కిలో పామాయిల్ రూ. 100 నుండి రూ. 170 వరకు పలుకుతుంది. కిలో కందిపప్పు పరిస్థితి అదే విధంగా ఉంది. ఈ నేపథ్యంలో రోజు కూలీ పనులకు వెళ్లి వచో వరకో సంపాదించుకున్న వారు నిత్యావసర వస్తువులను కొనుగోలు చేసుకోలేక పోతున్నారు. ఉన్నదాంట్లోనే సర్దుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మరో వైపు కూరగాయల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతూ పోతున్నాయి. దీంతో సామాన్యులు మరింత ఆర్థిక ఇబ్బందులకు గురి కాక తప్పడం లేదు. వివిధ రకాల కూరగాయలను కొనుగోలు చేసుకోవాలంటే పావు కిలో రూ. 20 నుండి 25 ధర పలుకుతుంది. తప్పని పరిస్థితుల్లో కూరగాయలను కొనుగోలు చేసుకోవాల్సి వస్తుంది. ఈ ధరలతోనే జనం ఉక్కిరిబిక్కిరి అవుతుంటే మరో వైపు సన్న బియ్యం ధరలు కొండెక్కాయి. వానాకాలంలో సన్నాల దిగుబడి తగ్గడమే ధరల పెరుగుదలకు కారణమంటున్నారు. వానాకాలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా పలువురు రైతులు వరి సాగు చేయకుండా భూములను బీళ్లుగా ఉంచారు. దీంతో సాగు విస్తీర్ణం తగ్గి సన్న బియ్యం దిగుబడి కూడా తగ్గిన కారణంగా ధరలు పైకెక్కాయి. సామాన్యులు సన్నబియ్యం కొనలేని పరిస్థితి దాపురించింది. దొడ్డు బియ్యం కొనుగోలు చేసుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపడం లేదు. దీంతో సమస్యకు పరిష్కారం దొరకక సామాన్య ప్రజలు పలు సందర్భాల్లో వస్తులుండాల్సి వస్తుంది. మార్కెట్లో నాణ్యతను బట్టి పాత సన్న బియ్యం ధర క్వింటాలుకు రూ. 8 వేల వరకు ధర పలుకుతుంది. కొత్తగా వచ్చిన వానాకాలం బియ్యం సైతం క్వింటాలుకు రూ. 6-7 వేల వరకు ధర పలుకుతున్నట్లు సమాచారం. 25 కెజిల సన్న బియ్యం బ్యాగు రూ. 1500 వరకు ధర పలుకుతుంది. సన్న బియ్యం ధరలకు రెక్కలు రావడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. హెచ్ఎంటి, బిపిటి, ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా, జైశ్రీరామ్ రకం పాత బియ్యం ధరలు సామాన్యులకు అందుబాటులో లేవు. దొడ్డు బియ్యం ధర క్వింటాలు రూ. 5 వేల వరకు పలుకుతున్నప్పటికీ జనం కొనేందుకు ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో సన్న బియ్యం తినేందుకు అలవాటు పడిన జనం దొడ్డు బియ్యం పట్ల మొగ్గు చూపడం లేదు. అంతే కాకుండా గత ప్రభుత్వం హాస్టళ్లకు సైతం సన్న బియ్యాన్ని సరఫరా చేసింది. సంక్షేమ హాస్టళ్లతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనానికి సన్న బియ్యాన్నే వినియోగిస్తున్నారు. ఒక్కసారిగా దిగుబడి తగ్గి వినియోగం పెరగడంతో ధరలు కూడా పైపైకి పోతున్నాయి. యాసంగి సీజన్లో 80 శాతం మేరకు దొడ్డు రకం విత్తనాలతోనే వరి సాగు చేశారు. ఐఆర్ 64, 1061, 1001, 1010, తెల్ల హంస తదితర వరి రకాలనే ఎక్కువగా పండిస్తారు. సన్న రకాలు పండే పరిస్థితి కనిపించడం లేదు. ఉత్తర, దక్షిణ తెలంగాణలో సైతం తక్కువ ఎకరాల్లో సన్నాలు సాగు చేశారు. దిగుబడి వచ్చినప్పటికీ ప్రజల అవసరాలకు తగ్గట్లుగా సరఫరా జరగని పరిస్థితి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వానాకాలంలో సన్నాలు ఎక్కువగా పండించారు. పంట దిగుబడి తక్కువ రావడంతో డిమాండ్ పెరిగింది. తీవ్ర వర్షాభావ పరిస్థితులు, వరి పైర్లకు తెగుళ్ల సోకడం తదితర కారణాలతో పంట దెబ్బతింది. బోర్లు, బావుల కింద వానాకాలంలో వరి సాగు చేసిన రైతులు కొంత మేరకు ప్రయోజనం పొందినప్పటికీ సాగర్ ఎడమ కాలువ కింద మాత్రం సాగు చేసిన రైతులకు అంతగా ప్రయోజనం కలగలేదు. ప్రస్తుతం యాసంగిలో ఎక్కువగా దొడ్డు రకం విత్తనాలను సాగు చేసిన నేపథ్యంలో ముందు ముందు సన్న బియ్యం ధరలు మరింత పెరిగి సామాన్యులు, మధ్య తరగతి కుటుంబాలపై మోయలేని భారం పడనుంది. ఇదిలా ఉండగా 2022-23 వానాకాలం సీజన్కు సంబంధించిన కష్టమ్ మిల్లింగ్ రైస్(సిఎంఆర్) ఇప్పటి వరకు సూర్యాపేట జిల్లాలో 17 శాతం పెండింగ్లోనే ఉంది. అధికారులు మిల్లర్లను ఈ నెల 31లోపు ఎఫ్సిఐకు సీఎంఆర్ బియ్యాన్ని ఇప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మిల్లర్ల వెంట పడుతున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నారు. సీఎంఆర్ విషయమై గత నెలలో వారం రోజుల్లో మూడు పర్యాయాలు సమావేశాలు నిర్వహించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్కుమార్రెడ్డి సమీక్ష చేశారు. జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, అధికారులు సిఎంఆర్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. బియ్యం ఇవ్వని మిల్లర్లపై రెవిన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం ఆస్తులు జప్తు చేసేందుకు వెనుకాడేది లేదని హెచ్చరిస్తున్నప్పటికీ పలువురు మిల్లర్లలో మార్పు రావడం లేదు. పెండింగ్ సిఎంఆర్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 31 వరకు అవకాశం ఇచ్చింది. 2022-23 సంవత్సరం వానాకాలంలో సూర్యాపేట జిల్లాలో 3,13,333 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 59 మిల్లులకు అందజేశారు. ఈ సీజన్లో మిల్లర్లు 2,10,261 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సివిల్ సప్లయ్ శాఖకు అందజేయాలి. 2022-23 యాసంగి సీజన్, 2023-2024 వానాకాలం సీజన్ కూడా పూర్తి అయింది. ఈ సీజన్లకు సంబంధించిన ధాన్యం మిల్లులకు చేరింది. ఇప్పటి వరకు 2022-23 వానాకాలానికి సంబంధించి 1,72,027 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ మాత్రమే ఇచ్చారు. ఇంకా 28,234 మెట్రిక్ టన్నులు బకాయి ఉంది. ఏ ఏ మిల్లుల వద్ద బకాయి ఉందో అధికారులు గుర్తించి గడువు ముగియవను న్నందున వెంటనే పెండింగ్ సిఎంఆర్ ఇవ్వాలని మిల్లర్లను ఆదేశిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ పరిస్థితులను గమనిస్తే ముందు ముందు సన్న బియ్యం ధరలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. తిరిగి దొడ్డు బియ్యం తినే రోజులు వస్తాయేమోనని భావిస్తున్నారు.

## డివిజనల్ పంచాయతీ అధికారి ఫర్వేజ్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



నల్లగొండ జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి(డిఎల్పిఒ)గా జిల్లాలోని కట్టంగూర్ మండల పంచాయతీ అధికారి (ఎంపిఒ) మహ్మద్ అథర్ ఫర్వేజ్కు పూర్తి అదనపు బాధ్యతలను కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ (పంచాయతీ వింగ్) పాటిల్ హేమంత్ కేశవ్ ఉత్తర్వులు జారీచేశారు. కాగా ప్రస్తుతం డిఎల్పిఓగా పనిచేస్తున్న కప్పల లక్ష్మీనారాయణ సెలవుపై 122 రోజులపాటు విదేశాలకు వెళ్తున్న నేపథ్యంలో కట్టంగూర్ ఎంపిఓగా పనిచేస్తున్న మహ్మద్ అథర్ ఫర్వేజ్కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు అందజేశారు. కాగా కట్టంగూర్ ఎంపిఓగా పనిచేస్తున్న ఫర్వేజ్ మంచి క్రమశిక్షణ కలిగిన ఉద్యోగిగా పనిచేయడం,వృత్తిపట్ల నిబద్ధత,పలు మండలాలకు ఇన్చార్జిగా, ఎన్నికల సమయంలో కూడా అదనపు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారన్న పేరుంది. దీంతో ఫర్వేజ్కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ఈసందర్భంగా డిఎల్పిఓగా నియమితులైన ఫర్వేజ్ను కట్టంగూర్ ఎంపిడిఓ పోరెడ్ల సునీతతోపాటు,పలువురు అధికారులు,సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పట్టభద్రులంతా విధిగా ఓటు దరఖాస్తు చేసుకోవాలి

### బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్

రాజాపేట ప్రభాతవార్త:

నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మంగళవారం రాజాపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దామోదర్ను కలిసి తన ఓటు దరఖాస్తు ఫారాలను సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. నవంబరు 1,2020 నాటికి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారందరూ ఓటు దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. పట్టభద్రులంతా విధిగా ఓటు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో పట్టభద్రుల ఎన్నికల్లో ఓటరుగా నమోదైన ఓటు హక్కు వినియోగించుకున్నప్పటికీ ఇప్పుడు ఆ ఓటర్ జాబితా చెల్లదు కావున అర్హత కలిగిన పట్టభద్రులంతా ఫిబ్రవరి 6వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా గాని, ఆఫ్లైన్ ద్వారా గాని ఫారం-18 దరఖాస్తు చేసుకోవాలని ప్రవీణ్ కుమార్ పట్టభద్రులను కోరారు.

## పాఠశాలలో యథేచ్ఛగా కొనసాగుతున్న నిబంధనలకు తిలోదకాలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలోని మంటిస్సోరి హై స్కూల్లో దాదాపు రెండు సంవత్సరాల నుండి యదేచ్ఛగా నిబంధనలకు తిలవధకాలు ఇస్తూ కరస్పాండెంట్ దశరథ ధనర్జన కొనసాగిస్తున్నారు. మంగళవారం పేరెంట్స్ తెలిపిన వివరాల ప్రకారం లీడ్ పేరుతో పిల్లలను తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టడంతో పాటు, బూట్లు, పుస్తకాలు, యూనిఫాం, అడ్డగోలు ఫీజులు, ఎస్ఎస్సి పరీక్ష ఫీజు పేరుతో ఎక్కువ వసూలు, నాణ్యతలేని విద్య, కనీస వసతులు లేని పాఠశాల, ఫేక్ పేరెంట్స్ కమిటీ అడ్డుపెట్టుకొని జిల్లా అధికారులకు తప్పుడు ప్రచారాలు లాంటి అనేక పొరపాట్లను దశరథ కొనసాగిస్తూనే ఉన్నాడు. అదేమిటని ప్రశ్నిస్తే పేరెంట్స్ అని చూడకుండా ఆరోపణలను చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చుకున్నాడు. ఈ విషయంపై డీఈఓకు గతంలో ఫిర్యాదు చేసిన కనీసం స్పందించకపోవడం పట్ల అనుమానం వస్తుందని పేరెంట్స్ ఆరోపించారు. జిల్లా కలెక్టర్ స్పందించి డీఈఓపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## జాన్పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలకు వేళాయె

(మొదటి పేజీ తరువాయి..)

### జాన్పహాడ్ దర్గా చరిత్ర:

జాన్పహాడ్లో సైదులు దర్గాను భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. అదే విధంగా గొల్లభామ శిల అయిన ప్రదేశాన్ని గొల్లభామ గుట్టగా భావించి ఇక్కడికి వచ్చిన భక్తులు అక్కడ నమస్కరించి తలా ఒక రాయి విసిరి వెళ్తుంటారు. అదే విధంగా సైదులు బాబా సేనానికి ఇక్కడ ప్రత్యేక సమాధి ఉంది. ఆయన సమాధి చుట్టూ పలువురు సైనికుల సమాధులు ఉన్నాయి. ఇక్కడికి వచ్చే భక్తులు సేనాని సమాధి చుట్టూ ఏర్పాటు చేసిన గ్రిల్స్కు తాళాలు వేస్తారు. కోరికలు తీరితే ఇక్కడికి వచ్చి కందూరు చేసి తాళం తీస్తారు. ఇది అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఇక్కడ నాగేంద్రుడి పుట్ట సైతం ఉంది. హిందువులు ఆరాధ్య దైవంగా పూజించే నాగేంద్రుడిని ఇక్కడికి వచ్చే ముస్లిం భక్తులు కూడా పూజించడం విశేషం. నాగేంద్రుడి పుట్ట ఉన్న చెట్టుకు ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకుంటారు. ప్రతి శుక్రవారం ఇక్కడ భక్తులు కందూరు పేరుతో మొక్కు చెల్లించుకుంటారు. కోరిన కోరికలు తీరితే గొర్రెపోతులు, మేకపోతులు, కోళ్ల బలిచ్చి భక్తులు మొక్కు చెల్లించుకుంటారు.

### మూడు రోజుల ఉత్సవం:

సైదన్న దర్గా ఉత్సవాలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. ఈ నెల 25న గుసుల్ షరీఫ్లో భాగంగా ఉదయం సైదులు బాబా సమాధులపై ఉన్న పాత చాదర్లను తొలగించి సమాధులను శుభ్రం చేస్తారు. వాటి చుట్టూ కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం





సైదులు బాబా సమాధులపై దట్టీలను ఉంచి పూలతో అలంకరించి ఉర్సు ప్రారంభిస్తారు. 26న గంధోత్సవం, 27న ప్రత్యేక దీపారాధనతో ఉత్సవాలు ముగుస్తాయి.

### జాతరకు చురుగ్గా ఏర్పాట్లు:

దర్గా వద్దకు వచ్చే భక్తుల సదుపాయాల కోసం రెవిన్యూ, పంచాయితీ సిబ్బందితో పాటు డెక్కన్ సిమెంట్ కరాఖ్గార యాజమాన్యం మంచి నీటి ట్యాంకర్ల ద్వారా మంచి నీటి సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నారు. వైద్య, ఆరోగ్యం, పోలీస్, ఆర్టీసీ, అగ్నిమాపక, 108 సిబ్బంది, ఎక్సైజ్ శాఖలు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షిస్తున్నారు. ఈ మేరకు హుజూర్నగర్ ఆర్డీవో జగదీష్రెడ్డి అధికారులతో నిరంతరం సమీక్షిస్తున్నారు. సీఐ రామలింగారెడ్డి, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో వెంకటాచారి, ఎస్ఐ లింగయ్య, వక్ఫ్బోర్డు ఇన్స్పెక్టర్ ఖాజా మొహినుద్దీన్ ఏర్పాటు పనులను పర్యవేక్షిస్తున్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కోదాడ డిఎస్పీ ప్రకాష్ తెలిపారు. దర్గా వద్ద భక్తులను నియంత్రించడానికి దర్గా ఎదుట, లోపల ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేస్తున్నారు. శూన్యపహాడ్ రహదారి వెంట, జాన్పహాడ్ రోడ్డు పెట్రోల్ బంక్ వద్ద వేర్వేరుగా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేస్తున్నారు. పార్కింగ్ ప్రదేశాలను దోజర్లు, జేసీబీలతో చదును చేస్తున్నారు.

### ప్రముఖులకు ఆహ్వానాలు:

దర్గా ఉర్సుకు హాజరు కావాలని కోరుతూ వక్ఫ్బోర్డు అధికారులు, దర్గా ముజావర్ జానీబాబా పలువురు ప్రముఖులకు ఆహ్వానాలు అందించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్కుమార్రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎంపిపి భూక్యా గోపాల్, జడ్పీటీసీ మాలోతు బుజ్జి మోతీలాల్తో పాటు పలువురు ప్రజాప్రతినిధులకు ఆహ్వానం అందించారు.

## వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఆలకుంట్ల బాలకృష్ణ

నాగారం, జనవరి 23, ప్రభాతవార్త :

తెలంగాణ వడ్డెర సంఘం సూర్యాపేట జిల్లా నూతన అధ్యక్షుడిగా నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన ఆలకుంట్ల బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన నియామకపత్రం అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ .. నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవిని ఇచ్చిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో వడ్డెర జాతిని విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర సంఘం అభివృద్ధికి నిస్వార్థంతో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య వెంకన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆలకుంట్ల ఉపేందర్, శివరాత్రి రాంబాబు, సైదులు, నవీన్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## రేపాక వాసికి డాక్టరేట్

**అడ్డగూడూరు ప్రభాతవార్త:** మండలంలోని డి.రేపాకకు చెందిన బండారి నరేష్ భూగర్భ శాస్త్రం విభాగంలో భూకంపనాల అనే అంశంపైన ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్డీ పూర్తి చేశారు. ఇటీవల పిహెచ్డీ పూర్తిచేసిన నరేష్ మంగళవారం డాక్టరేట్ పట్టా అందుకున్నారు. డాక్టరేట్ పట్టా పొందిన ఆయనకు ప్రొఫెసర్లు నగేష్, ప్రకాష్కుమార్ తో పాటు గ్రామస్తులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

# ఆడపిల్లలను రక్షించుకుందాం... సృష్టిని కాపాడుకుందాం..

–బేటి బచావో– బేటి పడావోపై మల్లాపురం అంగన్‌వాడి కేంద్రంలో అవగాహన సదస్సు

–ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ బి,రజిత



పెద్దఅడిశర్లపల్లి,జనవరి23,ప్రభాతవార్త: ఆడపిల్లలు లేకపోతే సృష్టే లేదని అలాంటి ఆడపిల్లలను,మహిళలను సంరక్షణ చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నదని పిఏపల్లి సెక్టారు సూపర్ వైజర్ బి.రజిత అన్నారు,మంగళవారం నాడు పిఏపల్లి మండలం లోని మల్లాపురం గ్రామపంచాయతీలోని అంగన్‌వాడి కేంద్రంలో జాతీయ బాలిక దినోత్సవ వారోత్సవాలలో భాగంగా పిల్లలకు,తల్లిదండ్రులకు బేటి బచావో– బేటి పడావోపై అవగాహన సదస్సును నిర్వహించారు,ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారి బి.రజిత మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ కోరకు ఉన్న చట్టాలు,హక్కులపైన వారికి అవగాహణ కల్పించారు.మహిళలు అన్నిరంగాల్లో పోటీ పడటంతో పాటు ముందంజలో ఉండాలని అన్నారు.గ్రామాలలోని తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనంలో పెళ్లిళ్లు చేయడం వలన వచ్చే అనార్థాలు గురించి తెలియ చేయాలని ఆమె తెలిపారు,యుక్త వయస్సు వచ్చిన తరువాతే బాలికలకు పెళ్లిళ్లు చేయాలన్నారు.మహిళలు అన్ని రంగాలల్లో ముందుండాలని విద్యార్థులకు సూచించారు,అమ్మాయిలు,అబ్బాయిల కంటే దేనిలో తక్కువ కాదని ఇద్దరు సమానం అని గ్రామలలోని తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ సుధామణి,గ్రామస్తులు తదితరులు పాల్గొనా న్నరు.

# నేతాజీ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం



హాలియా, ప్రభాతవార్త జనవరి 23: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం నేటి యువతకు స్పూర్తిదాయకమని పీఆర్‌టీయు రాష్ట్ర ఉపాధ్యాక్షులు మందా సైదులురావు గౌతమ్ అన్నారు. సోమవారం అనుముల మండలం నాయుడు పాలెం గ్రామంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 127వ జయంతి ని ఘనంగా నిర్వహించి చిత్ర పటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం ధైర్య సాహసాలతో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప అదర్శమైన దేశభక్తుడు నేతాజీ అని అన్నారు. నేటి విద్యార్థులు అయన జీవితాన్ని స్పూర్తి దాయకంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కేతావత్ చంద్రకళ కిరణ్, కొరేపాక పెద్ద మారయ్య, వేమాల మల్లీఖార్జున్, తెలగంశెట్టి అప్పారావు, కందుల శ్రీనివాస్‌రెడ్డి, మెగావత్ నర్సింహా, బాణావత్ కృష్ణ, మద్దిమడుగు ప్రవీణ్, కత్తుల మల్లారెడ్డి, షేక్ బాషా, మెగావత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి ఏసీడీపీవో సువర్ణ



హాలియా, ప్రభాతవార్త. జనవరి 23: అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యాబుద్దులు నేర్చుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏసీడీపీవో సువర్ణ అన్నారు. మంగళవారం ప్రాజెక్టు అనుముల పరిధిలోని హాలియా ప్రైమరీ పాఠశాలలో బాలికలకు బేటీ బచావో, బేటీ పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసంద ర్భంగా న్యూట్రిషన్ వివరాలు, సెల్ఫ్ డిఫెన్స్, ఉమెన్ ట్రాఫికింగ్ గురించి తెలియజేశారు. అదే విధంగా రక్తహీనత రాకుండా రాగిజావలాంటి మంచి పౌష్టి కాహారాన్ని తీసుకోవాలని అమ్మాయిల అభివృద్ధికి అటంకంగా ఉన్న బాల కార్మికత, హత్యాచారాలు, బాల్య వివాహాలు నిర్లక్షరాస్యత పై బాలికలకు అవగాహన కల్పించారు. అదే విధంగా బాలికలు రోజు యోగా, ధ్యానం చేయడం వల్ల శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత, చురుకుదనం, ఎక్కువగా ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె.రమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంమూర్తి, బి.వెంకటేశ్వర్లు, దివ్యజ్యోతి, జైపాల్‌రెడ్డి, ఏఎన్‌ఎమ్ పార్వతి, అంగన్‌వాడీ టీచర్ వజ్రమ్మ, బాలికలు, బాలురు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి: జిల్లా విద్యాశాఖాధికారి

హాలియా, ప్రభాతవార్త జనవరి 23:



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా విద్యాధికారి బిక్షపతి అన్నారు. మంగళవారం హాలియాలోని టైం పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరం స్పోర్ట్స్ మీట్‌ను హాలియా ఎస్.ఐ. శోభన బాబుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ క్రీడలు స్నేహా సంబందాలను మెరుగుపరుస్తాయన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో పాల్గొనాలన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. అంతకు ముందు విద్యార్థులు వారికి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలునాయక్, పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కెవీపీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ అవిష్కరణ

**హాలియా, ప్రభాతవార్త జనవరి 23:** కెవీపీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను హాలియాలోని సుందరయ్య భవన్‌లో కెవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను జిల్లా నాయకులతో కలిసి మంగళవారం అవిష్కరించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మహానీయుల స్పూర్తితో కెవీపీఎస్ నిర్వహిస్తున్న సామాజిక ఉద్యమాలు ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని ప్రతిఘటన శక్తిని పెంపొందిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ కమీషన్, సబ్‌ప్లాన్ చట్టం కోసం అనేక పోరాటాలు నిర్వహించి అనేక చట్టాలను సాధించిందన్నారు. నేటికి కొనసాగుతున్న కుల వివక్ష అంటరానితనం సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో కెవీపీఎస్ జిల్లా ఉపాధ్యాక్షులు దైద శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు దొంతాల నాగార్జున, దొరేపల్లి మల్లయ్య, మేకల వెంకన్న, రవి, చిన్నకొమ్ము జీవన్, వీరయ్య, కొండేటి సైదులు, కొండేటి కృష్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయంలో జరిగిన కార్యక్రమాల కర సేవకులకు ఘన సన్మానం

చండూరు,23జనవరి,ప్రభాతవార్త:




అయోధ్య రామాలయంలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా చండూరు మున్సిపాలిటీలోని శ్రీ సీతారామస్వామి దేవాలయంలో జరిగిన కార్యక్రమాలకు సహకరించిన కర సేవకులు శిర్ధపల్లి వాస్తవ్యులైన కొప్పోలు మురళిని మంగళవారం దేవాలయంలో ఘనంగా సన్మానించారు. అదే విదంగా కోలాట కళాకారులకు షీల్డ్ ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటి ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, విశ్వహిందూ పరిషత్ నాయ కులు మంచుకొండ చిన్న భిక్షమయ్య, ఉభయ దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం భిక్షమయ్య, కార్యదర్శి గంజి శ్రీనివాస్, మాజి ఎంపిటిసి రావిరాల శ్రీను, చిలుకూరు అశోక్, చిలుకూరు చంద్రశేఖర్, ఏలె సుధకర్, కర్నాటి శ్రీను, రాపోలు సత్తయ్య, రావిరాల ఓంకారం, కోమటి ఓంకారం, చిట్టిపోలు పుల్లయ్య, తిరందాసు దామోదర్, శ్రీను, చిలుకూరు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో,బేటి పడావో అవగాహన కార్యక్రమం

చండూరు రూరల్,23జనవరి,ప్రభాతవార్త: చండూరు ,కోటయ్యగూడెం, పడమటితాళ్ల , ఉడతలపల్లి గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలలోబేటి బచావో,బేటి పడావో అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిడిపివో కవిత మాట్లాడుతూ మహిళ సాధికారతలో భాగంగా ఆడపిల్లను రక్షించాలని, అదేవిదంగా ఆడపిల్లలను చదువులో ఉన్నతస్థాయికి చేర్చాలని , ఇందులో భాగంగా బేటి బచావో,బేటి పడావో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మార్పుకోసం పురుషులతో పాటు మహిళలని ఎదగనీయాలని కోరారు.ఆడపల్లను కాపాడాల్సి న బాధ్యత అందరిపైన ఉన్నదన్నారు. లింగవివక్షత, బాలికల అక్రమ రవాణా, పోషణ వంటి అంశాలపై కిషోర బాలికలు, గర్భిణి స్త్రీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ,ఎసిడిపివో వెంకటమ్మ, సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్లు కేదారి, జగదీశ్వరి, సునీత , విజయనిర్మల, సునీత, అస్మాన్‌బేగం, మణెమ్మ, సునీత, శారద, మౌనిక , పిల్లల తల్లిదండ్రులు , తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్‌పీ జిల్లా సంయుక్త కార్యదర్శిగా తక్కెళ్లపల్లి శ్రీనివాస్

హాలియా, ప్రభాతవార్త జనవరి 23:



బహుజన సమాజ్ పార్టీ జిల్లా సంయుకన కార్యదర్శిగా అనుముల గ్రామానికి చెందిన తక్కెళ్లపల్లి శ్రీనివాస్‌ను నియమిస్తూ సోమ వారం జిల్లా అధ్యక్షుడు యేకుల రాజారావు జిల్లా కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లా డుతూ తన నియామాకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు అర్.ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సాగర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.


**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, CHOWTUPPAL, AT: CHOWTUPPAL, YADADRI BHONGIR DIST.**

IN

O.S.No. 334 of 2023

BETWEEN:

1.Mrs. Kandakatla Santosha & Another S

...PLAINTIFF No.1 & 2

AND

1.THE THASILDAR Bhoodan Pochampally Village & Mandal Bhongir-Yadadri Dist, TS-508 284

2.All The Concerned

...DEFENDANTS No.1 & 2

To,

All Concerned

Please take notice that the Plaintiff's herein filed the above suit for declaration seeking to declare them as legal heirs of Late. K.Surender Reddy. If any person or persons having any objection for the same they shall appear before this Hon'ble court in O.S. NO.334/2023 at 10.30. A.M, on 13.02.2024 when the matter is taken up either in person or through a duly instructed Advocate and file their objections if any as otherwise the matter will proceeded and adjudicated as per law

// By Order Of The Hon'ble Court//

Mr.Maruti Rao.S

Advocate

Cell.No.9492630859

# విద్యార్థులు గణితం పట్ల భయాన్ని వీడాలి

**అనంతగిరి, జనవరి 23 ప్రభాతవార్త**

విద్యార్థులు గణితం పట్ల భయాన్ని వీడాలని తెలంగాణ మ్యాథ్స్ ఫోరం అనంతగిరి మండల శాఖ అధ్యక్షులు లక్ష్మీనర్సింహారావు అన్నారు. మంగళ వారం స్థానిక జిల్లా పరిషత్ ఉఎన్నత పాఠశాలలో మండల స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ఆయన మాట్లాడారు. టాలెంట్ టెస్ట్‌ల ద్వారా విద్యార్థులకు పరీక్షలపై భయం, ఆందోళనలు తొలగి పోతాయన్నారు. గణిత సమస్యలను అవగాహన చేసుకుంటే సాధించడం చాలా సులభమన్నారు. గణితంలో వేగం, ఖచ్చితత్వం ఉంటాయన్నారు. గణితంలో ఉత్తమ ఫలితాలను సాధించేందుకు తెలంగాణ మ్యాథ్స్ ఫోరం కృషి చేస్తుందన్నారు. అనంతరం టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులను అందజేశారు. ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ బహుమతి రమ్యశ్రీ, ద్వితీయ బహుమతి దివ్యశ్రీ, తెలుగు మీడియంలో మొదటి బహుమతి సింధు, ద్వితీయ బహుమతి షేక్ సఫియా, రెసిడెన్షియల్ స్కూల్స్ విభాగంలో



మొదటి బహుమతి రక్షిత, ద్వితీయ బహుమతి నందితలు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సుకన్య, మ్యాథ్స్ ఫోరం సభ్యులు మండవ ఉపేందర్, హరినాధ్, సురేందర్, కె. శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణం

**అనంతగిరి, జనవరి 23 ప్రభాతవార్త**

అయోధ్యలో రామాలయంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం రాత్రి మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో నెలవై ఉన్న రామాలయంలో సీతారామచంద్రుల కళ్యాణాన్ని వైభవంగా పురోహితులు సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. పగిడి రామారావు, రాణి దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన స్వామి వారి కళ్యాణాన్ని వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా నిర్వహించిన ఎదుర్కోళ్ల ఉత్సవం భక్తులను అత్యంత వైభవంగా ఆకర్షించింది. పురోహితులు సూర్యనారాయణశర్మ స్వామి వారి కళ్యాణం విశిష్టతను భక్తులకు వివరించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కళ్యాణం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, రజిని, పగిడి నాగయ్య లక్ష్మి, దాములూరి సత్యనారాయణ పార్వతి, గద్దె రామా రావు సరళ, గద్దె శ్రీనివాసరావు సంధ్య, చుండూరు సాంబశివరావు కోటేశ్వరి, గంటా సత్యనారాయణ పుస్పావతి, గద్దె సత్యనారాయణ పద్మ, గద్దె రఘుపతి కల్పన, చుండూరు మురళి రాణి, దాములూరి సతీష్ రాధిక, మాజీ సర్పంచ్ వెంపటి రూప, వంగవీటి శ్రీనివాసరావు, పగిడి వెంక టేశ్వర్లు, గాదె వీరభద్రం, గుళ్లపల్లి వెంకటేశ్వర్లు, గుండ్లపల్లి వెంకటేశ్వర్లు, గద్దె సత్యనారాయణ, చుండూరు నారాయణ, బొర్రా నవీన్, శ్రీరామ యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



**కరసేవకులకు సన్మానం:**

1990లో రామజన్మభూమి కమిటీ పిలుపు మేరకు వాయిలసింగారం నుండి కర సేవకులుగా వెళ్లిన వంగవీటి శ్రీనివాసరావు, దాములూరి సత్యనారాయణ పార్వతి దంపతులను ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

**మునగాల, జనవరి 23 ప్రభాతవార్త**



తెలంగాణ మ్యాథ్స్ ఫోరం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్‌ల ద్వారా విద్యార్థులకు పరీక్షలపై భయం, ఆందోళనలు తొలగి పోతాయన్నారు. గణిత సమస్యలను అవగాహన చేసుకుంటే సాధించడం చాలా సులభమన్నారు. గణితంలో వేగం, ఖచ్చితత్వం ఉంటాయన్నారు. గణితంలో ఉత్తమ ఫలితాలను సాధించేందుకు తెలంగాణ మ్యాథ్స్ ఫోరం కృషి చేస్తుందన్నారు. అనంతరం టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులను అందజేశారు. ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ బహుమతి రామ్‌చరణ్, ద్వితీయ బహుమతి మనుగత, తెలుగు మీడియంలో మొదటి బహుమతి నాగచరణ్, ద్వితీయ బహుమతి టి. విజయ్‌కుమార్‌లు గెలుపొందారు. ఈ కార్య క్రమంలో మునగాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు దండు సీతారామరాజు, అంజన్‌రెడ్డి, ఇతర గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర ్భంగా విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

**నడిగూడెం, జనవరి 23 ప్రభాతవార్త**



స్థానిక బాలుర ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ మంగళవారం తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. చదవడం, రాయడంలో వారికున్న సామర్థ్యాలను తెలుసుకున్నారు. తరగతి గదిలో విద్యార్థులతో చదివించారు. విద్యార్థులకు పంపిణీ చేసిన అభ్యా ్యస దీపికలు ఎంతగానో ఉపయోగపడనున్నందున సది ్వనియోగం చేసుకోవాలని సూచించారు. 10వ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మద్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## పిఎసిఎస్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

**కోదాడ రూరల్, జనవరి 23 ప్రభాతవార్త**



మండల పరిధిలోని చిమిర్యాల పిఎసిఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్‌పై డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మంగళవారం సొసైటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో 11 మంది డైరెక్టర్లు చైర్మన్, వైస్ చైర్మన్‌లకు వ్యతి రేకంగా చేతులెత్తడం జరిగింది. మొత్తం 13 మంది డైరెక్టర్లు కాగా సమా వేశానికి 11 మంది డైరెక్టర్లు హాజరై ఓటింగ్‌లో పాల్గొన్నారు. డీసీవో శ్రీధర్ ఆధ్వర్యం లో ఈ సమావేశం నిర్వహించారు. నూతన చైర్మన్ ఎన్నిక బుధ వారం జరగనున్నట్లు డీసీవో తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## పెన్షనర్స్ భవన్‌లో నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి

**కోదాడ రూరల్, జనవరి 23 ప్రభాతవార్త**



నేతాజి సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర్భంగా స్థానిక పెన్షనర్స్ భవన్‌లో మంగళవారం ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య సంఘ సభ్యులతో కలిసి నేతాజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరగకుండా వారు చేసిన పోరాటాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని వారు చూపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, జిల్లా కార్యదర్శి విద్యాసాగర్‌రావు, వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఒలంపిడియాడ్‌లో తేజ విద్యార్థుల ప్రతిభ


**కోదాడ రూరల్, జనవరి 22 ప్రభాతవార్త**

సైన్స్ ఒలంపియాడ్ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 9వ ఇంటర్నేషనల్ సైన్స్, గణిత ఒలంపియాడ్ పరీక్షలో స్థానిక తేజ టాలెంట్ స్కూల్ విద్యార్థులు 16 మంది ప్రతిభ చాటుకుని జాతీయ స్థాయిలో నిర్వహించే లెవల్ - 2 పరీక్షకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎం. అప్పారావు తెలిపారు. సైన్స్ ఒలంపియాడ్‌లో ఇద్దరు, మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో 14 మంది ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు.



## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

*చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త:*



మున్సిపాలిటీలోని 5వ వార్డు సంతోష్ నగర్‌లో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘము అధ్యక్షుడు చిర్రబోయిన కృష్ణ, మాజీ అధ్యక్షులు కడారి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు సాగర్ల మహేష్, నారగోని శ్రీను, కడారి చిన్న వెంకన్న, రాధారపు గిరి, కొత్తపల్లి నవీన్, ఎడ్ల మురళి, కొల్లోజు శ్రీకాంత్, చింతపల్లి మల్లేష్, నామని చిన్న, గుండెబోయిన శివసాయి, కసిరెడ్డి రాజు, బుస్స కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

*చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త:*



వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలని బిజెపి లీగల్ నియోజకవర్గ కన్వీనర్ గుండాల నరేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం తహశీల్దార్ దశరథకు ఓటర్ నమోదు దరఖాస్తు చేసుకున్నారు. 2020 నవంబర్ 1వ తేదికి డిగ్రీ పరీక్షలు పాస్ అయిన వారందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు కోసం డిగ్రీ మెమో ప్రొవిజనల్ ఆధార్‌కారనఉడ ఓటర్‌కార్డు ఒక పాస్‌ఫోటో అవసరమన్నారు.

## మహిళా సాధారికతపై అవగాహన

*చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త:*



మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని అంగన్వాడీ టీచర్ దాడి అరుణ అన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో స్థానిక లోయల స్కూల్ విద్యార్థులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. బాల్య వివాహాలను అరికట్టాలని లింగ నిర్ధారణ పరీక్షలకు చేపట్టరాదన్నారు. మహిళలు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బేటి పడావో బేటి బచావో కార్యక్రమంలో ఆడపిల్లను పుట్టనిద్దాం, చదవ నిద్దామని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వి.జ్యోతి, శోభారాణి, కృష్ణవేణి, బుజ్జమ్మ తదితరులున్నారు.

## సాగర్ నీటిని విడుదల చేసి వరి పైర్లను కాపాడాలి

**నడిగూడెం, జనవరి 23 ప్రభాతవార్త** భూగర్భ నీటిమట్టం అడుగంటిన నేపథ్యంలో యాసంగి వరి పైర్లు ఎండిపోతున్నందున సాగర్ నీటిని విడుదల చేసి వరి పైర్లను కాపాడాలని రైతులను ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరార. ప్రస్తుత పరిస్థితుల్లో సాగర్ నీరు విడుదల చేస్తే తప్ప యాసంగి వరి పంట చేతికొచ్చే పరిస్థితి లేదన్నారు. రైతులు వేల రూపాయలు వెచ్చించి బోర్లు, బావులు నిర్మించుకున్నప్పటికీ భూగర్భ నీటి మట ్టం అడుగంటడంతో ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. ఒక వైపు తీవ్ర వర్షాభావ పరిస్థితులు, మరో వైపు వరి పైర్లకు తెగుళ్లు సోకడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పాత బావుల్లో పూడిక తొలగించినప్పటికీ ఆశించిన నీటి మట ్టం పెరగడం లేదన్నారు. మరో 15-20 రోజుల పాటు వరి పైర్లకు నీరందకపోతే యాసంగి పంటపై ఆశలు వదులుకోవాల్సిందేనన్నారు. ప్రభుత్వం రైతుల ఇబ్బందులను గుర్తించి సాగర్ నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని వీరాంజనేయులు కోరారు.

## మండల స్థాయి టాలెంట్ టెస్ట్

*నడిగూడెం, జనవరి 23 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెంలో మంగళవారం మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి 10వ తరగతి విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌లో పాల్గొని ప్రతిభను చాటారు. ఎంఈవో సలీం షరీఫ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గణితంలో పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. నేటి సమాజంలో గణిత శాస్త్రం యొక్క ప్రాధాన్యత ఎంతగానో ఉన్నందున నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. సులభ పద్దతిలో గణితాన్ని భోదించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గణిత శాస్త్రంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చినందున అందుకు విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం గ్రామాన్ని గ్రామ పంచాయతీ చేయాలనీ తీర్మానం


*గుర్రంపోడ్, జనవరి 23, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండలంలోని కోయిగూరోనిబావి గ్రామ పంచాయతీలో భాగమైన వెంకటాపురాన్ని గ్రామ పంచాయతీ చేయాలనీ మంగళవారం గ్రామ సభలో తీర్మానించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ కోయిగూరోని గ్రామ పంచాయతీలో భాగంగా మా ఊరు ఉండడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నామని వారన్నారు. వెంకటాపురంలో 330ఓటర్లు, 500పై చిలుకు జనాభా ఉండడంతో గ్రామ పంచాయతీ ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. త్వరలో ఎమ్మెల్యే దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మామిడి అశోక్, గ్రామ కార్యదర్శి క్రాంతి కుమార్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నరసింహారావును పరామర్శించిన విలేకరులు

*నాగార్జునసాగర్, జనవరి 23, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ పైలాన్‌కాలనీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒర్సు నరసింహారావును స్థానిక విలేకరులు పరామర్శించారు. పక్షవాతంతో చికిత్స పొందుతున్న ఆయనను ఆయన నివాసంలో మంగళవారం స్థానిక విలేకరులు మల్లికార్జునరావు, శ్యామ్ కుమార్, అప్పారావు, నామ లింగయ్యలు పరామర్శించి ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

*మర్రిగూడ, జనవరి 23 ప్రభాతవార్త*

మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నేడు మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా మండల పరిధిలోని కొట్టాల గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారని, మద్యాహ్నాం మేటి చందాపురం(ఇందుర్తి) గ్రామంలో నూతన గ్రామపంచాయితీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించడంతో పాటు సాయంత్రం లెంకలపల్లి గ్రామంలో ప్రాధమిక ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పోస్టల్ డిపాజిట్‌దారులకు న్యాయం చేయాలి

*నాగార్జునసాగర్, జనవరి 23, ప్రభాతవార్త:*



పైలాన్ జెన్‌కో పోస్టాఫీస్‌లో సేవింగ్స్, ఫిక్స్‌డ్,రికరింగ్ డిపాజిట్లు చేసుకున్న నగదును సబ్ పోస్ట్‌మాస్టర్ రామకృష్ణ చేతివాటం ప్రదర్శించి మాయం చేయడంపై సత్వరమే విచారణ చేపట్టి తమకు నగదును ఇప్పించగలరని జిల్లా పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డిని నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్‌లో బాధితులు మంగళవారం కలిసి తమకు న్యాయం చేయాలని కోరారు. నగదు మాయమైన విషయంపై పోస్టల్ అధికారులు విచారణచేపట్టి నెల రోజులు గడుస్తున్న పోస్టల్ ఖాతాదారులకు ఎటువంటి హామీ లభించకపోవడంతో ఆందోళన చెందుతున్నామని తమకు పూర్తిగా భరోసాను కల్పిస్తూ నగదును తిరిగి ఇవ్వాలని కోరారు. జిల్లా పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి స్పందిస్తూ బాధితులకు సత్వరమే న్యాయం చేసేలాగా విచారణ చేపట్టి నగదును పూర్తిస్థాయిలో అందజేస్తామని హామీ ఇచ్చారు. పోస్టల్ బాధితులలో సంపూర్ణమ్మ, మల్లేశ్వరి, చెన్నయ్య, శివ, హనుమంతు తదితరులు ఉన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

*హాలియా, ప్రభాతవార్త జనవరి 23:*



అనుముల మండలం అల్వాల అడ్డరోడ్డుల డీసీపీ వెంకటేశ్వర్లు రెండో కుమారుడు చంద్రతేజ మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందడంతో అనుముల మండల కాంగ్రెస్ నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎడమకాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, జిల్లా కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సపావట్ పాండునాయక్, ప్రజా సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సర్థార్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## ఐఐటీ టెస్ట్‌లో వీఎస్‌అర్ విద్యార్థుల ప్రతిభ



**హాలియా, ప్రభాతవార్త జనవరి 23:** ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య అధ్వర్యంలో ఐఐటీ పౌండేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి టెస్ట్‌లో హాలియాలోని వీఎస్‌అర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాం ర్యాంకులను సాధించారు. ఈసందర్భంగా సోమవారం రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించిన దాసారి రామాంజనేయులు 9వ, మనోజ్‌కుమార్ 8వ, వరుణ్‌సందేశ్ 7వ, మౌనిక, నవ్య 6, ప్రణీతరెడ్డి, లోహిత్‌రెడ్డి 5వ తరగతిలను ప్రిన్సిపాల్ శివర్ల వెంకటయ్య అబి నందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీల్‌కుమార్, సాయి రాంరెడ్డి, జానయ్య, సాయికుమార్, నాగయ్య, జ్యోతి, అశ్విని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవ ర్యాలీ

**మర్రిగూడ, జనవరి 23 (ప్రభాతవార్త)**



జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులతో బేటీ బచావో – బేటీ పడావో ర్యాలీ నిర్వహించారు. సమాజంలో బాలికల సంరక్షణ, ఆరోగ్యం, పోషకాహార పంపిణీ, బాలికా విద్య, సామాజిక ఎదుగుదల తదితర అంశాలను గురించి నినాదాలు చేస్తూ గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల సంరక్షణ కొరకు చేపట్టి అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. అదే విధంగా సరంపేట గ్రామంలో కూడా బాలికా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సూపర్‌వైజర్ యశోద, ఉపాధ్యాయ బృందం, సరంపేట గ్రామ సర్పంచ్ వెంకటమ్మ, సూపర్‌వైజర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

**మర్రిగూడ, జనవరి 23 (ప్రభాతవార్త)**



నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డిని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ పిట్టల శ్రీనివాస్ మంగళవారం ఘనంగా శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండి కార్యకర్తల, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్శనం వేణుకుమార్, పోతేపాక లింగస్వామి, బందారు ప్రసాద్, మండల వెంకన్న, బొజ్జ నాగరాజు, భవానిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా ,పలువురికి గాయాలు

**మోతె,23జనవరి,(ప్రభాతవార్త):**

కూలీలతో వెళుతున్న అప్పి ఆటో బోల్తా పడి పలువురికి గాయాలు అయిన సంఘటన మోతె -కేశవాపురం గ్రామాల మధ్య పాశం వెంకన్న చేను వద్ద మంగళవారం చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం అప్పి ఆటో నడిగూడెం నుంచి హుస్సేన్‌బాదు గ్రామానికి మిరప కూలీ పనులకు వెళ్లిన కూలీలు ఆటోలో తిరిగి వస్తున్న క్రమంలో ఆటో మోతె ,కేశవాపురం గ్రామాల మధ్య పాశం వెంకన్న చేనువద్ద మూలమలుపులో అదుపుతప్పి బోల్తా పడటంతో ఏడుగురికి గాయాలు అయ్యాయి..పలువురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.క్షతగాత్రులను వెంటనే 108 వాహనంలో సూర్యాపేట ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఆటోలో 18మంది కూలీలు ఉన్నట్లు సమాచారం.సంఘటనా స్థలాన్ని ఏఎస్ఐ నికోలస్ పరిశీలించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## శివదీక్షా కరపత్రాల ఆవిష్కరణ

**చౌటుప్పల్, జనవరి 23 ప్రభాతవార్త:** చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో శివదీక్షా మాల కరపత్రాలను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 25 నుంచి శివదీక్షా పరులు మాల ధరించనున్నారని, వలిగొండ రోడ్డులో గల శివాలయంలోని సన్నిదానంలో భక్తులు సన్నిదానం చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఆదిమూలం శంకర్, తిగుళ్ల వెంటకేశం, బండి స్వామి, దాటి రమేష్, వీరమల్ల దాస్, కుక్కల నర్సింహా, వి.నర్సింహా, రవితేజ, ఇట్టగోని విగ్నేష్, రాము, కృష్ణ తదితరులున్నారు.



# ఘనంగా పరాక్రమ్ దినోత్సవ్

**నార్కట్‌పల్లి, జనవరి 23 (ప్రభాతవార్త)**

ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని కీలక మలుపు తిప్పిన సుభాష్ చంద్ర బోస్ జయంతిని పరాక్రమ్ దివస్ గా జరుపు కుంటామని ఆ మహనీయుని జీవితాన్ని అందరం ఆదర్శంగా తీసుకోవాలని మహాత్మా గాంధీ యునివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి అన్నారు. మంగళవారం ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యునిట్ 2 ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.స్వరాజ్యం కోసం ప్రాణాలను , పదవులను తృణప్రాయంగా త్యజించి ఆంగ్ల పాలకులకు వ్యతిరేకంగా శక్తి యుక్తులు నిండిన యువతను ప్రోది చేసి ఆజాద్ హింద్ ఫౌజ్‌ను ఏర్పాటు చేసిన మహానుభావులని ఆయన కీర్తించారు.సుభాష్ చంద్రబోస్ ప్రతి భారతీయునికి స్ఫూర్తి ప్రేరణ అని, లక్ష్యాలను చూసి బెదరకుండా శక్తిని ప్రోది చేసికుని నిరంతర ప్రయత్నంతో అనితర సాధ్యమైన లక్ష్యాను ఛేదించ వచ్చునసే సత్యాన్ని బోసు రుజువు చేశారని అన్నారు.అణువు అణువు స్వేచ్ఛా వాంఛ నిండిన సుభాష్ ప్రాణాలను సైతం లెక్క చేయక బలమైన వ్యవస్థలకు ప్రాణం పోశారని





కీర్తించారు.విద్యార్థులు నిరంతర స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. డా॥కే.ప్రేమ్ సాగర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి తదితరులు బోసును మరణంలేని నేతాజీ ప్రజల గుండెల్లో ఎప్పటికీ స్ఫూర్తిని రగిలిస్తూ జాతిని ముందుకు నడిపిస్తున్నారని కీర్తించారు.కార్యక్రమంలో హాస్టల్స్ డైరెక్టర్ డా॥దోమల రమేశ్, ఎన్ఎస్ఎస్‌పిఓ నాగార్జున, డా॥కళ్యాణి, డా॥ప్రశాంతి, అమరేందర్, రవీందర్ రెడ్డి, సుప్రీన్, డా॥శ్రీనివాసులు తదితర అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు డ్రైవర్ చంద్రన్న 19వ వర్ధంతి

**దేవరకొండ,23జనవరి,(ప్రభాతవార్త):**



దివంగత నేత , కార్మికుల హక్కులకోసం పోరాటం చేసిన నాయకుడు , దేవరకొండ మాజీ సర్పంచ్ డ్రైవర్ చంద్రన్న 19వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు అంతా స్మరించుకోనున్నారు. అదేవిదంగా అభిమానులు, రాజకీయ నాయకులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని పట్టణంలోఉన్న చంద్రన్న కాంస్య విగ్రహం వద్ద ఉదయం 9గంటలకు నివాళులు అర్పించనున్నారు. రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసి అందరి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారు చంద్రన్న. రాజకీయంగా, సామాజికంగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న చంద్రన్న ఎప్పుడూ ప్రజల గుండెల్లో ఉంటారని పలువురు అభిమానులు అన్నారు. అలాంటి చంద్రన్నతో గతంలో ఉన్న జ్ఞాపకాలను,అనుబంధాలను గుర్తు చేసుకొనున్నారు.ఈ సందర్భంగా ఆయన కుమారులు వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ , రాఘవేందర్‌గౌడ్‌లు మాట్లాడుతూ తమ తండ్రిఐన చంద్రన్నకు నివాళులు అర్పించిన అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు పట్టణంలోని స్థానిక టిడిపి కళ్యాణ మండపంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని, ఈ వర్ధంతి కార్యక్రమాన్ని చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందున అన్ని పార్టీల నాయకులు, చంద్రన్న అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని వారు ఒక ప్రకటన ద్వారా కోరారు.

## ఇంద్రపాల ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**చౌటుప్పల్, జనవరి 23 (ప్రభాతవార్త)**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి ఇంద్రపాల ముత్యాలమ్మ దేవాలయం వద్ద మంగళవారం ఒడి బియ్యంను శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు – సంధ్య దంపతులు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మ వెంకటయ్య, అంతటి విజయలక్ష్మీ బాలరాజు, ఆలె నాగరాజు, ఆలయ చైర్మన్ రావుల స్వామి, కేతరాజు గోపాల్, అచ్చయ్య, రాజు, జంగయ్య, సామకూర యాదయ్య, కొండూరి వెంకటయ్య, బాలగోని వెంకటేశం, గోపాల్, కేతరాజు రామదాసు, వెంటకయ్య, కడ్తాల శ్రీను,



రావుల శంకర్, నాగరాజు, శంకరయ్య, నర్సింహా, లింగస్వామి, అంజయ్య, మహేష్, ఊషయ్య, రావుల శివ తదితరులున్నారు.

## జనగాంలో మండల స్థాయి క్రీడా పోటీలు

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 23 (ప్రభాతవార్త)**



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు దోహదపడుతాయని జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం అన్నారు. జనగాం గ్రామంలో రిపబ్లిక్‌డే సందర్భంగా నిర్వహిస్తున్న మండల స్థాయి కబడ్డీ పోటీలను ఆమె మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గడ్డం మురళీధర్‌రెడ్డి, సర్పంచ దోనూరి జైపాల్‌రెడ్డి, ఎంపిటిసి గడ్డం రాములమ్మ పెంటయ్య, ఎడతి తిరుమలేష్, వార్డు సభ్యులు బెల్లంకొండ నర్సింహా, గడ్డం నరేష్, తండ యాదయ్య, బైకని సైదులు, గడ్డం అంజయ్య, ఏర్పుల సాయి, మక్క కల్యాణ్, గడ్డం రాజు, మంచాల కృష్ణయ్య, మంచాల ఐలయ్య, గడ్డం గాలయ్య, జయంతు తదితరులున్నారు.

## ఆరెగూడెంలో దివీస్ ఉచిత వైద్య శిబిరం

**చౌటుప్పల్, జనవరి 23 (ప్రభాతవార్త)**

ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని ఆరెగూడెం సర్పంచు మునగాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థు లకు దివీస్ యాజమాన్యం మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వారికి సమకూర్చిన మందులు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎం.వెంకటేశం, పి.శేఖరరెడ్డి, భూపాల్‌రెడ్డి, మన్నె ప్రతాప్‌రెడ్డి, ఎం.రవీందర్‌రెడ్డి, ఎం.అనిల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఎం.దశరథ, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.



# టియస్‌యూటిఎఫ్ మండల నూతన కార్యావర్గం

కట్టంగూర్, జనవరి 23,ప్రభాతవార్త

టియస్ యుటిఎఫ్ మండలశాఖ సర్వసభ్య సమావేశంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో టెట్ నుండి మినహాయింపు ఇచ్చేలా ప్రభుత్వం చొరవ చూపాలని, ఒకవేళ టెట్ తప్పనిసరి అయితే ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించి ప్రమోషన్లకు అవకాశం కల్పించాలన్నారు. వచ్చే వేసవి సెలవుల్లో ప్రమోషన్లు, బదిలీలు నిర్వహించాలని, ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని నూతన ప్రభుత్వాన్ని కోరారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశం, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య,సీనియర్ నాయకులు నర్రా సరళ పాల్గొని ప్రసంగించారు. తర్వాత మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బుప్పి రాంమోహన్, ప్రధాన కార్యదర్శిగా దేశపాక కృష్ణ, ఉపాధ్యక్షులుగా ఐ.శ్రీనివాసరవి, కే.నాగలక్ష్మి, కోశాధికారిగా పోశం సైదులులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎండి.బురాహానుద్దీన్, ఎఫ్‌డబ్ల్యుఎఫ్ కన్వీనర్ కె.శ్రీనివాసు లుని మరియు మండల కార్యదర్శులుగా యాదయ్య, నాగేశ్వరరావు, మల్లికార్జున్, శైలజ,సౌజన్యను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా జిహెచ్ఎంలు కక్కిరేణి బద్రీనారాయణ, పి.వెంకటరమణలను, సీనియర్లు సరళ, రాజశేఖర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.





# పిఆర్టీయూ టిఎస్ నూతన డైరీని ఆవిష్కరించిన ఎంపిపి

కట్టంగూర్, జనవరి 23,ప్రభాతవార్త

ఉపాధ్యాయుల అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరపు క్యాలెండర్,డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యలభిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ దొంకెన స్వప్న,ఎంపిడిఓ పోరెండ్ల సునీత,మండల విద్యాధికారి మేక నాగయ్య, పిఆర్‌టియు అధ్యక్ష,కార్యదర్శులు నిమ్మనగోటి వెంకటరమణ,సట్టు గోపి, సంఘం నాయకులు అంబటి అంజయ్య,సంగెం వెంకట్‌మోహన్, చిన్నిశ్రీను, రాధాకిషన్,కొత్త అమృతయ్య,గాదె రాంరెడ్డి, రమణారావు, నీలా కనకయ్య, జూలకంటి జ్యోతి, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అంతటి సైదులు, పిల్లి సాయిలు, మేడి శ్రీనివాస్,శ్యామల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛా పక్వాడాపై అవగాహన

చౌటుప్పల్, జనవరి 23 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛా పక్వాడ అవేర్‌నేస్ కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్కం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ వారిచే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఆఫ్ ఐటి, ఐఆర్ఎస్ గోపాల్, జాయింట్ కమిషనర్ మహేందర్, డిఇఒ నారాయణరెడ్డిలు పాల్గొనగా, కార్యక్రమంలో వి.శ్రీధర్, ఎ.కిరణ్‌కుమార్, విజయ, ఎస్ఎంసి చైర్మన్ కె.అశోక్, ఎంపిటిసి ఈశ్వరమ్మ వెంకటేశం, మాజీ సర్పంచ ఎం.కృష్ణ, నర్సిహా, ప్రధానోపాధ్యాయులు దుర్గయ్య తదితరులున్నారు.



# ఈనెల 28న కట్టంగూర్‌లో ఉచిత వైద్యశిబిరం

కట్టంగూర్, జనవరి 23,ప్రభాతవార్త

మండలకేంద్రమైన కట్టంగూర్‌లోని సాందీపని ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు ఈనెల 28వ తేదీ ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు డాక్టర్ కంచర్ల హరీష్ వెల్లడించారు. మండలకేంద్రానికి చెందిన డాక్టర్ కంచర్ల హరీష్ అందించిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మల్టీ స్పెషాలిటీ క్యాంపును నిర్వహిస్తున్నామని, ఇందులో అన్నిరకాల సాధారణ వ్యాధులకు, మహిళల వ్యాధులకు ఉచిత కన్సల్టేషన్‌తోపాటు ఉచిత మందుల పంపిణీ ఉంటుందన్నారు. ఈ శిబిరంలో బిపి,షుగర్, కీళ్లనొప్పులు, నరాల బలహీనత, గుండెనొప్పి, థైరాయిడ్, శ్వాస సంబంధిత వ్యాధులతోపాటు మహిళలకు సాధారణ స్త్రీ సమస్యలు,కడుపునొప్పి,ఇర్రెగులర్ పీరియడ్స్, సంతానోత్పత్తి సమ స్యలు, ఇతర అంటువ్యాధులకు పరీక్షలను నిర్వహిస్తారన్నారు. ఈఉచిత వైద్యశిబిరంలో జనరల్ ఫిజీషియన్,క్యాన్సర్ స్పెషలిస్టునైన తనతోపాటు స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ మాధవిరుద్రా, డాక్టర్ హబితా తదితరులు పాల్గొంటారని, మండల ప్రజలు ఈ ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా డాక్టర్ కంచర్ల హరీష్ పిలుపునిచ్చారు.

# పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న శాలివాహన సంఘం అధ్యక్షులు

గుర్రంపోడ్, జనవరి 23, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండలం శాలివాహన సంఘం అధ్యక్షులు వెంకటాపురం విష్ణు చలిదోన లక్ష్మి నరసింహ దేవస్థానం ప్రాంగణంలో జరుగుతున్నటు వంటి వడ్డేపల్లి గ్రామానికి చెందిన మేళ్లవాయి ఆంజనేయులు ఆమని కుమార్తె అన్విక మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం లక్ష్మి నరసింహ దేవస్థానం దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి తిరుమలేష్, వెంకటాపురం శ్రీను, బొడ్డుపల్లి వెంకటేష్ మమత, కామిశెట్టి వెంకటేష్, వెంకటాపురం సతీష్, కామిశెట్టి మల్లేష్, సిలివేరు లింగం సంధ్య, వెంకటాపురం ఆంజనేయులు,కామిశెట్టి జున్ను, సిలివేరు పరమేష్, వెంకటాపురం భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# అట్ట ముక్కలతో అయోధ్య రామాలయ నమూనా

**చిట్యాల రూరల్, జనవరి 23, ప్రభాతవార్త:** అయోధ్యలోని రామ మందిరంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పలువురు భక్తులు తమకు తోచిన విధంగా భక్తిని చాటుకున్నారు. చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన నల్ల బాలాజీ రాముడిపై ఉన్న భక్తిని ఇలా చాటుకున్నారు. అట్ట ముక్కలతో అయోధ్య రామాలయం నమూనాను సిద్ధం చేశాడు. అయోధ్య నమూనాను తయారు చేసిన బాలాజీని గ్రామస్తులు, యువకులు పలువురు శాలువాతో సత్కరించి అభినందించారు.



# వివిధ శాఖాధికారుల నియామకం

నార్కట్‌పల్లి, జనవరి 23 ప్రభాతవార్త

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డుకు నూతన సెక్రటరిగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేటిక్స్ అధ్యాకులు కె.హరీష్ కుమార్‌ను, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా మేనేజ్మెంట్ కళాశాల అధ్యాపకురాలు డా॥లక్ష్మీ ప్రభను, ఐక్యు ఏసి కోఆర్డినేటర్‌గా రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డా॥ప్రశాంతిని నియమిస్తూ రిజిస్ట్రార్ అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు.ఆయా విభాగాలకు నియమించిన అధికారులు ఒక సంవత్సరం పాటు సేవలందించనున్నారు.సహఅధ్యాపకులు శాఖాధికారులుగా నియామకం అవడంపట్ల అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# పళ్ళసెట్ల పంపిణీ

**నార్కట్‌పల్లి, జనవరి 23 ప్రభాతవార్త:** ప్రపంచ ప్రోస్థోడాంటిక్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కామినేని ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలకు దంత సంరక్షణ గురించి, పాడైన దంతాలను ఎలా కాపాడుకోవాలి, వాటిని ఎలా పునరుద్దరించాలనే అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.కిమ్స్ చైర్మన్ కామినేని సూర్యనారాయణ చేతుల మీదుగా ప్రజలకు కృత్రిమ దంతాల సెట్లను ఉచితంగా పంపిణీ చేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥మహేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరి డా॥అనులేఖ, హెచ్ఓడి డా॥సుధీర్, ప్రోస్థో విభాగం మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 23 ప్రభాతవార్త

బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను మంగళవారం నారాయణపురంలో నిర్వహించారు. ఈ సందర భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ గైనకాలజిస్ట్ డా॥శ్వేతా ప్రియాంక హాజరై బాలికల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శానిటరీ ప్యాడ్స్, రక్తహీనత చిక్కిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ యశోద, ఎక్తా రాణి, జిల్లా మాస్ మీడియా అధికారి మధుసూదన్‌రెడ్డి, భార్గవి, మనీషా, పాఠశాల ప్రత్యేక అధికారి శివ రంజనీ తదితరులున్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మునగాల, జనవరి 23 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెరువు గ్రామానికి చెందిన రామకృష్ణ(25) సోమవారం టాటా ఏస్ వాహనంలో సూర్యాపేట నుండి మేళ్లచెరువుకు వెళ్తుండగా మార్గమధ్యలో ఆకుపాముల శివారులో రిలయన్స్ బంకు సమీపాన తాను ప్రయాణిస్తున్న టాటా ఏస్ వాహనం డ్రైవర్ కెవిన్‌రాజు ముందుగా వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుండి ఢీకొట్టాడు. ప్రమాదంలో రామకృష్ణకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు. కాగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. బంధువుల మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు. గాయపడిన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో

**చిట్యాల రూరల్, జనవరి 23, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమానికి సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆడపిల్లలపై వివక్ష చూపకూడదన్నారు. మహిళలు అన్ని రంగాల్లో గణనీయ ప్రగతి సాధిస్తున్నారని తెలిపారు. వారి హక్కుల రక్షణ సమిష్టి బాధ్యతగా గుర్తించాలన్నారు. అంతకుముందు లింగ వివక్ష, బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా, పోషణ, చదువు ప్రాముఖ్యత, మహిళా సాధికారిత వంటి అంశాలపై కిశోర బాలికలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, వైద్యురాలు డా. స్రవంతి, అంగన్వాడీ టీచర్లు ఇందిర, అరుణ, ఆశా కార్యకర్త రజిత హెచ్ఎం రమేష్ పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం

### పలు కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపన

### ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



నాంపల్లి, 23జనవరి, ప్రభాతవార్త: మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తాను కంకణం కట్టుకున్నానని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. మండలంలోని కేతేపల్లి, మేళ్లవాయి, ఫకీర్‌పురం, సుంకిశాల, చల్లవానికుంట గ్రామాలలో ఎన్ఆర్‌జిఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీలు, పసునూరు , నర్సింపహల గూడెంలో 31 లక్షలతో నిర్మించిన హెల్త్ సెంటర్‌లను ప్రారంభించారు. అనంతరం పగిడిపల్లి గ్రామంలో 2 కోట్ల 93లక్షలతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన నాంపల్లి మండలాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తానని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏడుదొడ్ల శ్వేత, జడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, పిఆర్ డిఈ రఘుపతి, టిఎస్ఎంఎస్ఐడిసి డిఈ లోకా నాయక్ , పిఆర్ ఏఈ సతీష్‌రెడ్డి, ఎరెడ్ల రఘుపతిరెడ్డి, పూల వెంకటయ్య, పానుగంటి వెంకన్నగౌడ్, కత్తి రవీందర్‌రెడ్డి, గజ్జల శివారెడ్డి, సర్పంచులు కొరె హేమలత, మైపమ్మ, కవిత, రాములు, పోగుల దివ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ: ప్రజల అవసరాల మేరకు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రారంభించాల్సిన పనులు, ప్రతిపాదిత పనులు, బడ్జెట్, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గతంలో చేపట్టిన అభివృద్ధిపనులు, పెండింగ్లో ఉన్నపనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లు, వైకుంఠధామాలు, ధోబీగాట్స్, ఎల్ఈడి లైట్స్, రోడ్ డివైడింగ్, జంక్షన్లు, పారిశుద్ధ్య సేకరణ వాహనాలు, మిషన్ భగీరథ, సీసీ రోడ్స్, డ్రైనేజ్ పనుల పురోగతి పై చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్‌పాటిల్, నల్లగొండ ఇంఛార్జి మున్సిపల్ కమిషనర్ రవి, పబ్లిక్ హెల్త్ ఎస్. ఈ.కందుకూరి వెంకటేశ్వర్లు, ఈఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ఈ శ్రమ్ పోర్టల్‌ను నమోదు చేయాలి...**

సామాజిక భద్రతతోపాటు వివిధ సంక్షేమ పథకాలను అందించేందుకు అసంఘటితరంగ కార్మికులందరికి అవగాహన కలిగించి ఈశ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కార్మిక శాఖ ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ పథకం ద్వారా చేరిన ప్రతి అసంఘటిత కార్మికుడికి 12 అంకెలు గల ప్రత్యేక గుర్తింపు కార్డు (యుఎయన్) – (యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ నెంబరు) ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈకార్డు ఉంటేనే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రత పథకాలు, వివిధ సంక్షేమ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ డి.సి.రాజేంద్ర ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

### ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి, ప్రభాతవార్త : చింతపల్లి మండలంలో ఉన్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఎన్నికలకు సంబంధించిన పట్టభద్రులు అందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మంగళవారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఇంకా ఎవరైనా పట్టభద్రులు ఓటు కోసం ధరఖాస్తు చేసుకోని వారు ఉంటే వెంటనే ధరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే పట్టభద్రులకు సూచించారు. వారి వెంట ఎంపీపీ భవాని పవన్‌కుమార్, వైస్ ఎంపీపీ యాదిగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, డీసీసీ అధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి, సర్పంచ్‌లు ముచ్చర్ల యాదగిరి, కాయితీ జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రవినాయక్, మాజీ జడ్పీటీసీ హరినాయక్, ఎంపీటీసీ సదానందం, దోటి వెంకటనర్సి రెడ్డి కో.ఆప్షన్ జహంగీర్, ఎరుకల వెంకటయ్యగౌడ్, కాసారపు శ్రీను, ఎలిమినేటి నర్సిహా, గడ్డం పురుషోత్తంరెడ్డి, దాసరి శ్రీనివాస్‌యాదవ్, జంగయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు



చింతపల్లి ప్రభాతవార్త: వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వ పథకాల అవగాహన కల్పించు సంకల్ప యాత్ర మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ చేసిన ఎస్బిఐ మేనేజర్ రామాంజనేయులు, మల్లేపల్లి ఎస్బిఐ మేనేజర్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన పథకం కింద సంవత్సరానికి రూ.430 ప్రీమియం చెల్లించుకుంటే ఏదైనా ప్రమాదం జరిగితే రూ.2లక్షలు ప్రమాద పొందవచ్చని, ఇదే స్కీములో సంవత్సరానికి రూ.1000 ప్రీమియం కట్టుకుంటే ఏదైనా ప్రమాదవశాత్తు జరిగితే ప్రమాదం జరిగి మరణించినట్లయితే రూ.20లక్షల బీమా పొందవచ్చు, అదేవిధంగా అటల్ పెన్షన్ యోజన రేపు విద్యుత్యం వచ్చినప్పుడు వయసు మీద పడిన వారు ఇప్పుడే ముందు భవిష్యత్తుగా 40 సంవత్సరాలు వాళ్ళు నెలకు రూ.1400 చెల్లించి ఈ యొక్క అటల్ పెన్షన్ యోజన పథకంలో జాయిన్ అయినట్లయితే భవిష్యత్తులో 60 సంవత్సరాలు దాటిన తర్వాత రూ.5వేలు పెన్షన్‌గా పొందవచ్చు, ఇలాంటి అనేక పథకాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు చేనమోని రాములు, శివర్ల రమేష్ యాదవ్, సముద్రాల నగేష్, శ్రీనివాస్ రెడ్డి, వెన్నం శేఖర్, జక్కుల రమేష్, గడ్డి మహేందర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి

రాజాపేట ప్రభాతవార్త: జనవరి 26న గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఆఫీసులలో, అన్ని గ్రామాల్లో, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని రాజాపేట తహసిల్దార్ దామోదర్‌కి ఎంఈఎఫ్ రాజాపేట మండల కన్వీనర్ ఇంజ మహేష్ మాదిగ వినతిపత్రాన్ని అందజేశారు. రెండు సంవత్సరాలు 11 నెలల 18 రోజులు కష్టపడి, మనకు భారత రాజ్యాంగాన్ని అందించారు. అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టని వారిపై, చర్య తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, వరకల తిరుపతి, గుమ్ముల ప్రభాకర్, బింగి కరుణాకర్ పాల్గొన్నారు.

## క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయి

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ, 23జనవరి, ప్రభాతవార్త: క్రీడలు మానసిక ఉత్సాహంతోపాటు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, పిసిసి సభ్యులు జాల నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మక్కామల్ల వెంకటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు యూనుస్, పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు కుమార్ నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఆలేరు యూనిట్ సమావేశం



రాజాపేట ప్రభాతవార్త: మండల కేంద్రమైన రాజాపేటలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్మెంట్ ఉద్యోగుల సంఘం ఆలేరు యూనిట్ స్థాయి సమావేశం మంగళవారం శ్రీ రామ కృష్ణ సాయి మందిరంలో కార్యవర్గ సమావేశం జరిగింది. ఆలేరు యూనిట్ తరపున అధ్యక్షులు చింతకింది మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యవర్గ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. లైఫ్ సర్టిఫికెట్లు, ఇన్ కం టాక్స్, నూతన సభ్యత్వం, ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేయించుట కొరకు, పెన్షనర్ల సమస్యలపై వివరంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎం.నరసింహారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు బల్ల దామోదర్, ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు, ఉపాధ్యక్షులు ఏ.యాదగిరి, కోశాధికారి వంగపల్లి మల్లేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు వంచ ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి వల్లాల మధుసూదన్, సలహాదారులు విశ్వం, పట్ల బాల్ రెడ్డి, బీర్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీలలో చౌకధరల దుకాణాల ఏర్పాటుకు చర్యలు

### అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ: నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ లలో చౌకధర దుకాణాలు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి డిఎస్ఓ ,డిఎం., ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, పౌర సరఫరాశాఖ డి.టి.లతో వెబెక్స్ సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సూచనలు చేశారు. బినామీ రేషన్ షాప్ డీలర్లను గుర్తించి తొలగించాలని, ఇందుకు తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఖాళీగా వున్న చౌకధర దుకాణాల డీలర్లు నియామకం కు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లులు తనిఖీచేసి సి.ఎం.ఆర్.డెలివరీ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, డిఎంనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్టను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

## నేడు స్వామి వారి దర్శనానికి మంత్రులు రాబోతున్నారు

## ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని, యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంకు వచ్చే భక్తులకు అన్ని రకాల (వసతి,మౌళిక) సదుపాయాలు కల్పిస్తామని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సుధాహేమేందర్‌గౌడ్ సమక్షంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. గత ప్రభుత్వం తెలంగాణకు తలమానికంగా చేసుకున్నామని చూపించే యాదగిరిగుట్టను అన్ని విధాల విస్మరించిందని, స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల వద్ద నుండి కార్లులో వస్తే రూ.500లు వసూలు చేస్తున్నారని, గుట్టపైకి ఆటోలు ఎక్కనివ్వకుండా ఆటో డ్రైవర్ పొట్టలు కొట్టిందని, భక్తులకు వసతి సౌకర్యాలకు ఎటువంటి కాటేజీలను నిర్మించలేదని మండిపడ్డారు. వైటీడీఏ కొండ కొంద గల ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. మున్సిపల్ అభివృద్ధికి నిధులు కార్పొరేషన్ నుండి అప్పు తెచ్చుకున్నారని, ఈ అప్పును మున్సిపల్ నుండే కట్టే విధంగా జీవో తెచ్చుకున్నారని, దీని వలన మున్సిపల్ నిధులు మొత్తం ధ్వంసం అయ్యాయని అన్నారు. నేడు యాదగిరిగుట్ట దర్శనానికి పలువురు మంత్రులు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు రాబోతున్నారని, వారికి ఈ విషయాలపై ముందే వివరించడం జరిగిందని, యాదగిరిగుట్ట అభివృద్ధి అన్ని విధాల సహకరిస్తామని మంత్రులు హామీ ఇచ్చారని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్, మున్సిపల్ కమీషనర్‌లు అజయ్, చక్రపాణి, ఏఈలు శ్రీరామ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# రూ॥ 26 లక్షల విలులైన గంజాయి పట్టివేత

## పంతంగి టోల్‌గేట్ వద్ద 90 కిలోల గంజాయి స్వాదీనం

**చౌటుప్పల్, జనవరి 23 ప్రభాతవార్త**
యాదాద్రి భునవగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా సోమవారం పక్కా సమాచారంతో మహేశ్వరం జోన్ ఎస్‌ఓటి పోలీసుల బృందం చౌటుప్పల్ పోలీసులతో కలిసి పంతంగి టోల్‌గేట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో 90 కిలోల ఎంగు గంజాతో వెళ్తున్న కారును అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన మహ్మద్ రహీస్ అఫ్రీది(40), మద్యప్రదేశ్‌కు చెందిన మిథ్లేష్‌సింగ్(28లు కలిసి న్యూడిల్లీకి చెందిన ఓ గ్రడ్స్ వ్యాపారితో పరిచయం ఏర్పాటు చేసుకుని సులువుగా డబ్బులు సంపాదించాలన్న లక్ష్యంతో ఈ పనులకు ఒడిగట్టారు. అసలు కారు నెం. డిఎల్ 2సి ఎకె 5995 కాగా దాని స్థానంలో నఖిలీ కారు నెం. ఎపి09 బిఎల్ 1556గా మార్చి ఎపిలోని రాజమండ్రి నుంచి న్యూఢిల్లీకి గంజాయిని రవాణా చేస్తే ఒక్కో సరుకుకు భారీగా డబ్బులు ఇస్తామని చెప్పి వెళ్తున్న క్రమంలో పక్కా సమాచారంతో వాహనాలను తనిఖీ చేసిన సమయంలో సదరు కారులో డిక్కీలో వెనుకసీటు కింది భాగంలో సీక్రెట్ క్యాబిన్, డిక్కీలో ఇనుప రేకులతో కప్పి సీక్రెట్ క్యాబిన్‌ను తయారు చేసి అందులో ఎండు గంజాయి దాచి తరలిస్తున్నారు. పట్టుబడిన గంజా విలువ రూ.26.70 లక్షలు ఉంటుందని, వారి వద్ద నుంచి సదరు గంజా, కారు, రెండు ఫోన్లు స్వాదీనం చేసుకుని రాచకొండ జోన్ సిపి జి.సుదీర్‌బాబు, ఎస్‌ఓటి డిసిపి కె.మురళీధర్‌ల ఆధ్వర్యంలో అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు ఉంచినట్లు తెలిపారు.





# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి



## ఎమ్మెల్యే బాలునాయక్

**చింతపల్లి, ప్రభాతవార్త :**
ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో పనిచేసిప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తరుణంలో మొదటిసారిగా మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా దేవరకొండ శాసనసభ్యుడు నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు పలు అంశాలపై అధికారులతో కలిసి చర్చించారు. చివరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అవడంతో అన్ని గ్రామాల సర్పంచ్‌లకు ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో గ్రామాల సర్పంచ్‌లకు ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తమ సమస్యను సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలు పేరుకుపోయాయని, విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమావేశం దృష్టికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తీసుకువచ్చారు. గత సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదని, ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో కరెంటు హై వోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉందని అధికారులు స్పందించకపోవడంతో సమస్యలు తీవ్రమవుతున్నాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇట్టి సమస్యలపై బాలు నాయక్ మాట్లాడుతూ .. గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్నా పరిష్కరించాలని, ఆయా శాఖల అధికారులకు తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉండి ప్రజల సమస్యపై దృష్టి పెట్టాలని అదికారులకు సూచించారు. ముఖ్యంగా ఇప్పటికే ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో మంచినీటి సమస్య రాకుండా చూడాలని, మిషన్ భగీరథ అధికారులకు ఆదేశించారు. గ్రామపంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మండలంలో ఇప్పటికే నూతనంగా 16వేలకు పైగా ధరఖాస్తులు వచ్చాయని, ప్రతి ధరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి లబ్ధిదారులను ప్రభుత్వ పథకాలు అందేవిధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి ఒక్కరికి రైతు బంధు వస్తుందని, ఎలాంటి అపోహాలు నమ్మవద్దని కోరారు. ప్రతి రాజకీయానికి అతీతంగా గ్రామాలు అభివృద్ధి జరగాలని కోరారు. తొలుత గ్రామంలోని బీసీ కాలనీలో రూ.25లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ భవనంతో పాటు మన ఊరు మన బడి కింద వచ్చిన రూ.42లక్షల వ్యయంతో మూడు గదులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కంకణాల ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యాదిగౌడ్, ఎంపీడీవో రాజు, ఎమ్మార్వో శంషుద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**మునగాల, జనవరి 23 ప్రభాతవార్త:**
జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరరావు, కోదాడ డిఎస్పీ ప్రకాష్, సిఐ వీరరాఘవులు, ఎస్ఐ లోకేష్ ఆధ్వర్యంలో మండలం కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో సైబర్ నేరాలు, సోషల్ మీడియా, డ్రగ్స్, మత్తు మందులు, గంజాయి నిషేధంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహిళలు, పిల్లల భద్రత గురించి పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కళాబృందం చేత సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్‌ఫ్రీ నెంబర్ 1930 గురించి, సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి షీ టీమ్స్, మహిళల భద్రత, పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆట, పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ కృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణరెడ్డి, కానిస్టేబుల్ నిరంజన్, ఉపాధ్యాయులు, పోలీస్ కళాబృందం ఇంచార్జి యల్లయ్య, గోపయ్యాచారి, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో రాష్ట్ర మంత్రి, విఫ్ పర్యటన

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**
నేడు మండలంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలు బుధవారం పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేంగర్‌గుప్త, స్థానిక సర్పంచ్ జెన్నాయికోడె నగేష్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

# బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విఫ్



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండలం రాంపూర్ తండా చిన్న లక్ష్మాపూర్ గ్రామం పొట్టిమర్రి తండాలో దుర్గమ్మ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, నాయకులు రాజారం, పట్టు నాయక్, పూలపల్లి వెంకటేష్ యాదవ్, వల్లపు రమేష్, సున్నాల రఘు, సంపత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్ధిక సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండలంలోని జాల గ్రామానికి చెందిన చెవిటి ఉప్పలయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న గ్రామస్తులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, ఉప సర్పంచ్ గంధముల నరసింహులు, వెటర్నరీ డాక్టర్ బర్మా రామచందర్, నాయకులు కొండం మహేందర్ రెడ్డి, ఠాకూర్ బీకాం సింగ్, ఠాగూర్ పున్ రాజ్ సింగ్, గుర్రాల బాల కనకయ్య, దొబ్బల గణేష్, కొండ ముత్యం రెడ్డి, కోటగిరి బాలచారి, కొల్లూరు ఆంజనేయులు, కొన్యాల రాంరెడ్డి, దొబ్బల కనకయ్య, సాయిలు, చంద్రయ్య, మురళి, బత్తుల పోచన్నపేట మల్లయ్య పాల్గొన్నారు.

## ఎడమకాల్వకు వెంటనే నీటిని విడుదల చేయాలని..ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

**మిర్యాలగూడ, జనవరి 23 ప్రభాతవార్త**

ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు భూగర్భ జలాలు పెంపొందించేందుకు నాగార్జునసాగర్ ఎడమకాలువకు నీటిని వెంటనే విడుదల చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం అధ్వర్యంలో మంగళవారం సిపిఎం కార్యాలయం నుండి రాజీవ్ చౌక్‌మీదుగా ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమకాలువ ఆయకట్టు పరిధిలో రైతులు వరి నాట్లు వేసుకున్నారని, సాగునీటి విడుదల అవుతుందని కొందరు, బోర్లబావుల కింద మరికొందరు రైతులు వరి సాగుచేశారని, ఇప్పుడు భూగర్భ జలాలు తగ్గిపోయి బోర్లు, బావులు ఎండిపోతున్నాయన్నారు. నాగార్జునసాగర్‌లో 520 అడుగుల టిఎంసి నీటిమట్టం ఉందని, అందులో నుండి 15 టిఎంసి నీటిని వాడుకోవడానికి అవకాశం ఉందని, పది రోజుల పాటు ఎడమకాలువ నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపి భూగర్భ జలాలను పెంపొందించాలన్నారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీష్‌చంద్ర, రాగిరెడ్డి మంగారెడ్డి, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రెమిడాల పరుశురాములు, వినోద్‌నాయక్, శశిధర్‌రెడ్డి, పోలేపల్లి గోవిందరెడ్డి, కోడిరెక్క మల్లయ్య, పాపానాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నేతాజీని నేటి యువత అదర్శంగా తీసుకోవాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, జనవరి 23 ప్రభాతవార్త**

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకొని సమస్యలపై ఉద్యమించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం పట్టణంలోని వాడవాడల నేతాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పలు కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీది ప్రత్యేక అధ్యాయమన్నారు. సివిల్‌సర్వీస్ ఉద్యోగానికి రాజీనామా చేసి పోరాట పటిమగల యువతతో ఆజాద్‌హింద్ ఫౌజ్ పేరిట నేషనల్ ఆర్మీని తయారు చేసి బ్రిటిష్ సైన్యానికి ఎదురొడ్డి పోరాడిన ఘనత నేతాజీదేనన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు. నేతాజీ శిలా విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, శ్రీపతి శ్రీనివాస్, భీమ్లానాయక్, సూరి, అలివేలు, శోభ, సత్యం, ఆలిండియా ఫార్వర్డ్‌బ్లాక్ జిల్లా ప్రధానకార్యదర్శి పరంగి రాము, మహిళా అధ్యక్షురాలు నర్సమ్మ, ఎండి జలీల్, ప్రవీణ్, గిరి, దుర్గమ్మ, ఫాతిమా, రూపశ్రీ, రోజాశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ అధ్యక్షులుగా వేణుగోపాల్‌రెడ్డిని కొనసాగించాలి

**మిర్యాలగూడ, జనవరి 23 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణ పరిధిలో సమస్యల పరిష్కారంతో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్ష పదవి కొనసాగింపుపై మంగళవారం కాంగ్రెస్ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూకల వేణుగోపాల్‌రెడ్డిని కొనసాగించాలని కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. రాబోయే పార్లమెంట్, మున్సిపల్ ఎన్నికల్లో వేణు సారథ్యంలోనే కాంగ్రెస్ గెలుపు సులభమవుతుందనే విషయాన్ని జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)లకు తీర్మాన ప్రతులు పంపినట్లు పేర్కొన్నారు.



# ఎస్ఎంసి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం

**త్రిపురారం,23జనవరి,ప్రభాతవార్త:**

డ్రాపవుట్స్‌ను తగ్గించి పేద విద్యార్థులకు ఉచిత, నాణ్యమైన ప్రభుత్వ విద్యను మెరుగైన మౌలిక వసతుల కల్పనతోపాటు విద్యా ప్రమాణాల పెంపు, విద్యాహక్కు చట్టం 2009ని పకడ్బందీగా అమలు పరిచేందుకు ఉద్దేశించిన పాఠశాల యాజమాన్య కమిటీలకు ఈ నెల 29న ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల జాబితాలను పాఠశాల నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు. అభ్యంతర స్వీకరణకు ఈ నెల 23 వరకు గడువు ఇచ్చి 24న తుది జాబితాను ప్రకటించనున్నారు. అన్ని యాజమాన్యాల పరిధిలో పని చేసే పాఠశాలలతోపాటు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు,ఆదర్శ, ఎయిడెడ్,గురుకుల పాఠశాలలోని 1నుండి 8వ తరగతి చదివే విద్యార్థుల తల్లిదండ్రులతో కూడిన తుది జాబితాతో ఈ నెల 29న ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికల నిర్వహణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ప్రతి తరగతి నుండి ముగ్గురు సభ్యులను ఎన్నుకుని(వారిలో ఒకరు విధిగా మహిళ ఉండాలి) వారి నుండి చైర్మన్ ,వైస్ చైర్మన్‌లను ఎన్నుకుంటారన్నారు. మండలంలోని 38 ప్రాథమిక , నాలుగు ప్రాథమికోన్నత , 5 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు ఆదర్శ,కెజిబివి పాఠశాలల్లో ఎన్నికలను నిర్వహించనున్నారు. వారితో ఆరుగురు ఎక్స్ అఫీషియో సభ్యులు ,ఇద్దరు కోఆప్షన్ సభ్యులు ఉంటారు. 2019 నవంబర్‌లో జరిగిన పాఠశాలల విద్యా కమిటి ఎన్నికలను రెండేళ్ల కాల పరిమితి ముగిసినప్పటికీ వివిధ కారణాలవల్ల నాలుగు సార్లు పదవి కాలాన్ని పొడగించారు. ఎట్టకేలకు ఎన్నికల నిర్వహణకు విద్యాశాఖ కార్యాచరణ చేపట్టడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగే మొట్టమొదటి రాజకీయాలకు సంబంధంలేని ఎన్నిక కాబట్టి పాఠశాలల అభివృద్ధి కొరకు పాడుపడేవారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని పలువురు కోరుతున్నారు.







## షబ్బీర్ అలీకి కళాశాల చైర్మన్ మహిమూద్‌అలీ అభినందనలు

**మిర్యాలగూడ రూరల్, జనవరి 23 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన మాజీ మంత్రి షబ్బీర్‌అలీకి మిర్యాలగూడ పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు, మీనా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మహిమూద్‌అలీ మంగళవారం హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఎస్సి ఎస్టీ బిసి మైనార్టీల సంక్షేమ కోసం షబ్బీర్‌అలీ కృషి చేస్తారని పేర్కొన్నారు. మైనార్టీ వర్గానికి చెందిన షబ్బీర్‌అలీని ప్రభుత్వ సలహాదారుగా నియమించడం పట్ల సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత ఏడిఈ రవికుమార్

**మిర్యాలగూడ, జనవరి 23 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని 220/132 కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల పనుల నిమిత్తం ఈనెల 24న ఉదయం 7 గంటల నుండి 9:30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మిర్యాలగూడ ఏడిఈ కోడిరెక్క రవికుమార్ తెలిపారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ మరమ్మతుల నిమిత్తం మిర్యాలగూడ మున్సిపాలిటీ, మిర్యాలగూడ రూరల్, త్రిపురారం, దామరచర్ల మండలంలోని నునావత్‌తండా సబ్‌స్టేషన్ పరిధిలో, అడవిదేవులపల్లి మండలంలో విద్యుత్ సప్లయ్ నిలిపివేయడం జరుగుతుందన్నారు.అందుకు వినియోగదారులు అసౌకర్యం గమనించి సహకరించగలరని కోరారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**మిర్యాలగూడ, జనవరి 23 ప్రభాతవార్త**

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒన్,టూ అధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ బిక్షమయ్యగౌడ్ అధ్యక్షతన 'పరాక్రమదివస్'ని ఘనంగా నిర్వహించారు. సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ కో-ఆర్డినేటర్ వెంకటరమణ, రామ్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య, నరేందర్‌రెడ్డి, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నూతనకల్,23జనవరి,ప్రభాతవార్త:**

మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి ఆశ్రిత అన్నారు. మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రికి వచ్చిన రోగులను పరీక్షించి , వారికి అవసరమైన పరీక్షలను నిర్వహించారు. అనంతరం వారికి కావలసిన మందులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ తారమ్మ, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పల్లెదవాఖాను చేయూత

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని వలిగిల్లకు చెందిన ప్రవాస భారతీయులు కొలను కమలాకర్ జ్యోతిరెడ్డిలు పుట్టిన ఊరిపై మమకారంతో ఆ గ్రామంలో పల్లె దవాఖానకు వైద్య పరికరాలకు తమ వంతు సహకారంగా రూ.50వేలను తన తల్లిదండ్రులు కొలను అమృత లక్ష్మరెడ్డిల చేతులమీదుగా వైద్యాధికారి సుమన్, కళ్యాణ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి రాంరెడ్డి, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ న్యాయయాత్రపై దాడి సిగ్గుచేటు

ఆలేరు, ప్రభాతవార్త :



ఏఐసీసీ అగ్రనేత రాహూల్‌గాంధీ చేస్తున్న భారత్ జోడో న్యాయ్‌యాత్రపై అస్సాంలోని సోనిత్పూర్ జిల్లాలో బీజేపీ గుండాలు దాడి చేయడం సిగ్గుచేటని ఆలేరు యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. దాడి చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణ ముందు అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉట్కూరి సురేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె సంతోష్, జనరల్ సెక్రటరి కర్రే అజయ్, యూత్ జనరల్ సెక్రటరి శివశంకర్, పఠరె రమేష్, సుంకరి విక్రం, ఇమ్రాన్ ఖాన్, బీదన భాస్కర్, పాగంటి కృష్ణ, బండపల్లి మహేష్, రవి, మధు, కంద్రాజ్ శివ, తదితరులు పాల్గొన్నారు.

# అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలి

గుండాల, ప్రభాతవార్త :



అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని సీపీయం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గుండాల మండల తహసిల్దార్ జలజ కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మండల పరిధిలోని నవాబు పటే రిజర్వాయర్ కింద కాలువలకు భూములు కోల్పోయిన ఒక్కో రైతు నుండి రెండు సార్లు భూమి కోల్పోయినట్లు రికార్డుల్లో నమోదైందని ఆర్ఎస్ఆర్, ముటేషన్, ఫౌతి, లావుని పట్టా, పట్టా దారు పాస్ పుస్తకాల్లో తప్పుల సవరణలతో పాటు టీ.పరిధిలోకి వచ్చే వివిధ రకాల భూ సమస్యల పరిష్కారం కోరుతూ ఆన్‌లైన్‌లో వేలాది మంది రైతులు ధరఖాస్తులు చేసుకుని తమ సమస్యల పరిష్కారం కోసం యేండ్ల తరబడి ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుండాల మండలంలో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల భూ సమస్యలను జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్ళి వాటి పరిష్కారం కొరకు కృషి చేయాలని, పరిష్కరించాలని ఆయన కోరారు.

# ఆటో బోల్తా, ముగ్గురికి తీవ్ర గాయాలు

మేళ్లచెరువు జనవరి 23 ప్రభాతవార్త



మండలంలోని హేమ్లతండా సమీపంలో కోదాడ ప్రధాన రహదారిపై మంగళవారం ఆటో బోల్తాపడి ఆటోలో ఉన్న ముగ్గురికి తీవ్రగా యాలయ్యాయి. కోదాడవద్ద గల సాలార్‌జంగ్‌పేట నుండి దొండ పాడుకు వెళుతున్న ఆటో బోల్తా పడటం వలన తీవ్రగాయాలపాలయ్యారు. బాధితులను కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్య సహాయం అందిస్తున్నారు.

# యాదగిరీషుని సేవలో ఎమ్మెల్సీ సుంకరి రాజు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై గల శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి మంగళవారం ఎమ్మెల్సీ సుంకరి రాజు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. అనంతరం అర్చకస్వాములు వేదాశ్వీచనం అందించగా .. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని పహిల్వాన్‌పురంకు చెందిన తావురి రాజమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందగా ఆమె కుటుంబానికి అదే గ్రామానికి చెందిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ సభ్యులు మంగళవారం అందజేశారు.

# విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి

వలిగొండ, ప్రభాతవార్త :



వలిగొండ మండలంలోని నర్సాపురం మధిర వెంకన్న బావిగూడెంకు చెందిన రైతు నల్ల రాజురెడ్డి పాడి ఆవు విద్యుత్ షాక్‌తో మృతిచెందింది. రైతు రోజు మాదిరిగానే ఆవును సోమవారం రాత్రి కట్టేసి ఇంటికి వెళ్ళారు. మంగళవారం ఉదయం ఆవును కట్టిన తాడును తెంచుకుని బావి పక్కనే ఉన్నవిద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కనెక్షన్ కలిగిన వైరు తగలడంతో పాడి ఆవు అక్కడిక్కడే మృతిచెందింది. బావి దగ్గరకి వెళ్ళిన రైతు విగతజీవిగా పడి ఉన్న ఆవును చూసి బోరును విలపించారు.




# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

కొండమల్లేపల్లి 23 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాసులు చంద్రబోస్ చిత్రపటానికి పులమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు చంద్రబోస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సముద్రాల సీనయ్య, కొర్ర లోక్యానాయక్, ఎబినేజర్ జగదీశ్వర్, సూర్యానాయక్, చంద్రయ్య, జనార్ధన్‌రెడ్డి, నల్ల నరసింహ, దేవకుమార్, అశోక్‌రెడ్డి, శ్రీపతిరావు, సైదానాయక్, లింగారెడ్డి, ఇద్దయ, సంపత్‌కుమార్, కలమ్మ, నీరజ, సరస్వతి, ఉమా మహేశ్వరి, మంజుల, నాగేంద్రమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# యువత సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనతో పనిచేయాలి

తుంగతుర్తి, జనవరి 23 ప్రభాతవార్త:



నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు నిర్వహించి అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సమాజ సేవకుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒరుగంటి సత్యనారాయణ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి స్వాతంత్రం రావాలనే దృఢసంకల్పంతో ప్రత్యేకంగా ఆర్మీ తయారు చేసి బ్రిటిష్ వారితో యుద్ధం నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకయ్య, భాస్కర్, ఎర్ర హరికృష్ణ, రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వార్తా క్యాలెండర్ ఆవిష్కరణ

తుంగతుర్తి, జనవరి 23 ప్రభాతవార్త:

నిజాలను వెలికి తీసి నిర్భయంగా బహిర్గతం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వార్తా తెలుగు జాతీయ దిన పత్రిక పనిచేస్తుందని సీఐ బ్రహ్మమురారి, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో 2024 వార్తా దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. వార్తా పత్రికలో వస్తున్న కథనాలను సామాన్య ప్రజల సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకవస్తు వారి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తుందని అన్నారు. వార్తా పత్రిక విలేకరి గుండగాని రాము పోలీస్ సిబ్బంది తునికి వెంకన్న, నియాం జనసముద్రం విలేకరి తడకమళ్ల తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని సన్మానించిన ఎఫ్ఎస్‌సీఏ కమిటీ సభ్యులు

**వలిగొండ, ప్రభాతవార్త :**

ఫ్రెండ్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వలిగొండ నూతన కమిటీ సభ్యులు మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి పూల మొక్కను అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎఫ్ఎస్‌సీఏ కమిటీ అధ్యక్షుడు కొండూరి బాలరాజు, ప్రధాన కార్యదర్శి గంజి చండిప్రసాద్, కార్యవర్గ సభ్యుడు ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. క్లబ్ ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. అదేవిధంగా మండలంలోని మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేయాలని కోరగా అందుకు ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తన సాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఏ గౌరవ సలహాదారులు పబ్బు ఉపేందర్‌బోస్, కుంభం వెంకట్‌పాపిరెడ్డి, బత్తిని సత్యనారాయణ, సుంకి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బత్తిని శేట్టయ్య, గంధమల్ల స్వామిరాజ్, కీర్తి



రమేష్, కోశాధికారి కొండూరి భాస్కర్, కార్యదర్శులు కాసుల వెంకటేశం, పబ్బు వెంకటరమణ, కూర శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి యానాల సత్యనారాయణరెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి ఎల్లంకి మురళి, ఆడిట్ కమిటీ సభ్యులు మురారిశెట్టి కృష్ణమూర్తి, కాసుల మధుసూదన్, సభ్యులు పల్సం భానుప్రకాష్, యాంకర్ల మచ్చేందర్, ఎక్కలదేవి మల్లేశం పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**

భూధాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 127వ జయంతి సందర్భగా నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పోచంపల్లి శివారులో ఉన్నటువంటి చిన్న పిల్లల అనాధ ఆశ్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అద్యక్షుడు వంగూరి కృష్ణ, గౌరవఅధ్యక్షుడు తడక వెంకటేశం, సారా బాలయ్య,



ఉపాధ్యక్షుడు వోడుగ లింగం, ఉపాధ్యక్షులు మక్తల్ వెంకటేశంగౌడ్, తడక శంకర్, సెక్రటరి రమేష్‌గౌడ్, కోశాధికారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సర్వసభ్య సమావేశం

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

మండలం పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నిరంజన్‌వలీ తెలిపారు. సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

# సైబర్ క్రైంపై అవగాహన సదస్సు

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండలం ములకపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్‌లో మంగళవారం రాచకొండ పోలీసు కమీషనరేట్ యాదాద్రి భువనగిరి జిల్లా జాగృతి పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో సైబర్ క్రైంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తుర్కపల్లి మండల ఎస్సై రాఘవేందర్‌గౌడ్, ఎస్సై రంగాచార్యులు, కళాబృందం ఇంచార్జ్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సంధిలరాజుగౌడ్, ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, కిరణ్‌కుమార్, బాలకృష్ణ, శైలజ, రాధ, లావణ్య, సంతోషి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజాపేటలో శ్రీ సీతారామల కళ్యాణోత్సవం

**రాజాపేట ప్రభాతవార్త:**



అయోధ్యలో శ్రీరాముని విగ్రహాన్ని ప్రతిష్ట సందర్భంగా సోమవారం రాజాపేటలోని అభయాంజనేయ స్వామివారి ఆలయంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ ఉత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు చలివేదుల రాజేశ్వర్ శర్మ పూజలు చేయగా, పురగిర క్షత్రియ భక్తులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. సమసాని రాజ మల్లయ్య, మంచాల వీరేశం, మంచాల భద్రయ్య, దాచేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ జయంతి

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



స్వాతంత్ర్య సమరయోధుడు ఆజాద్ హిందూ పౌజ్ వ్యవస్థాపకుడు నేత సుభాష్‌చంద్రబోస్ 127వ జయంతిని శివాజీ, నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నేతాజీని ఆదర్శంగా ప్రతి విద్యార్థి తీసుకోవాలని సర్పంచ్ జెన్నాయికోడె నగేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, యూత్ అధ్యక్షుడు ప్రతికంతం శంతన్‌రాజు, ఏ.మురళికృష్ణ, సభ్యులు చెరుకు శ్రీనివాస్, పోతగాని మల్లేష్, డీ.భాస్కర్, బీ.సత్యనారాయణ, వెంకటయ్య, పరకాల రాంబాబు, బీ.శేఖర్, మల్లికార్జున్, సుభాష్‌రెడ్డి, కోరె మల్లేశం, మజ్జిగ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ కమిటీ ఎన్నిక

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



యూనిటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ఆత్మకూరు(ఎం) మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దర్శనం వెంకన్న ప్రధాన కార్యదర్శిగా జూకంటి కరుణాకర్, ఉపాధ్యక్షుడుగా సురకంటి అనిత, ఏ.సోమయ్య, కోశాధికారిగా దొడ్డి రవి, వివిధ అనుబంధ విభాగాలకు అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా నాయకులు ఏ.వెంకటాచారి, మెతుకు సైదులు, దడిపల్లి వెంకన్న, కట్ట రమేష్, కొర్ర ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.




# విద్యతో సామాజిక వెనుకబాటు దూరం

**త్రిపురారం,23జనవరి,ప్రభాతవార్త:**



సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ,అందుకు విద్య ఒక్కటే మార్గమని లిటిల్ ప్లవర్ పాఠశాల ప్రధానోపాద్యాయులు కందిమళ్ల దామోదర్ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక లిటిల్ ప్లవర్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాలికల విద్యతో సామాజిక వెనుకబాటు, సామాజిక రుగ్మతలు దూరం అవుతాయని, అందుకు ఆరోగ్యకరమైన సమాజం అవసరమని, దాన్ని అందించే అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బాలకార్మిక, బాల్య వ్యవహారాల వ్యవస్థ నిర్మూలతోనే వారిని విద్యావంతులుగా చేయవచ్చన్నారు. కొన్ని శారీరక,మానసిక ఎదుగుదలకు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందించాలన్నారు. మహిళలు ఆత్మరక్షణ కొరకకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు షేక్ ఫరీదాబేగం, విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు కంచనపల్లి శైలజ, ఎల్లేశ్వరి, మంగా, పర్వీన్, కిషోర బాలికలు, తదితరులు ఉన్నారు.

# రాయపల్లిలో పశువైద్యశిభిరం

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



మండలంలోని రాయపల్లిలో మంగళవారం పశు సంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిభిరం నిర్వహించారు. శిభిరంలో పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణ గురించి చికిత్స రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, పంజాల సుమతి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ పీ.సత్యనారాయణ, ఉపసర్పంచ్ కే.సంధ్య, వైద్యాధికారి వల్లాల సంతోష్‌కుమార్, సిబ్బంది రవి, గణేష్, సైదులు, మహేష్, సురేష్, గణేష్, సురేందర్, పాల్గొన్నారు.

# సర్పంచ్‌ను సన్మానించిన యువకులు

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

మండల కేంద్రం సర్పంచ్ జెన్నాయికోడె నగేష్‌ను స్థానిక నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సేవా రంగంలో ఉత్తమ ప్రతిభను గురించి పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఇటీవల నల్గొండలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌కు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా యువకులు సర్పంచ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం

### అవిశ్వాస సమావేశానికి చైర్మన్ జయబాబు గైర్హాజర్

### - కౌన్సిలర్లు అందరు అవిశ్వాస తీర్మానానికి మద్దతు





***నేరేడుచర్లటౌన్ జనవరి 23 ప్రభాతవార్త***

నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబుపై మంగళవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీరా మ్రనం నెగ్గింది. మున్సిపల్ కౌన్సిలర్లు దరఖాస్తు చేయగా జిల్లా కలె క్టర్ ఉత్తర్వుల మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు సమక్షంలో అవిశ్వాససమావేశాన్ని నిర్వహించారు. సమావేశం అనంతరం ఎన్నికల అధికారి ఆర్డీవో వివరాలను విలేకరుల సమావేశంలో వివరించారు. మున్సిపాల్టీలో 14మంది కౌన్సిలర్లు, ఇరువురు కోఆప్షన్ సభ్యులతో మొత్తం 16మంది ఉండగా అవిశ్వాస సమావేశానికి చైర్మన్ చందమల్ల జయబాబు, ఇరువురు కోఆప్షన్ సభ్యులు గైర్హాజర్‌కాగా 13 మంది కౌన్సిలర్లు కొణతం చినవెంకటరెడ్డి, రణపంగ నాగయ్య, షేక్ షహనాజ్, షేక్ బాషా, అలక సరిత, తాళ్లూరి సాయి,కొదమగండ్ల సరిత, బానోత్ లలిత, నూకల సుగుణమ్మ, బచ్చలకూరి ప్రకాశ్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, వేమూరి నాగమణి, కుంకు సులోచనలు సమావేశానికి హాజరుకాగా అవిశ్వాస తీర్మానానికి కౌన్సిలర్లందరు ఏకగ్రీవంగా చేతులెత్తి ఆమోదించడంతో అవిశ్వాసం నెగ్గ్గినట్లుగా ప్రకటించినట్లు ఆర్డీవో తెలిపారు. ఎన్నికల వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేదించినట్లు పేర్కొన్నారు. చైర్మన్ చందమల్ల జయబాబు కౌన్సిలర్లకు అందజేసిన విషయం ఆయన దృష్టికి తేగా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటారని అన్నారు. 2020 సంవత్సరంలో 15 వార్డులకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ 7, సీపిఎం 1, బిఆర్ఎస్ పార్టీ 7 కౌన్సిలర్లు గెలు పొం దారు. మున్సిపల్ చట్టం ప్రకా రం కోఆప్షన్ స భ్యులనునియవి ంచ ుకొని చందమల్ల జయ బాబును చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఇటీవల 13వవార్డు కౌన్సిలర్ చల్లా శ్రీలతారెడ్డి కౌన్సిలర్ పదవికి, వైస్ చైర్మ న్ పదవికి రాజీనామా చేసి హుజూర్‌నగర్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో 14 మంది కౌన్సి లర్లతోపాటు రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి కోఆప్షన్ సభ్యులుగా కొనసాగుతున్నారు. ఇటీవల బిఆర్ఎస్ నుండి గెలుపొందిన కౌన్సిలర్లు షేక్ బాషా, అలక సరిత, కుంకు సులోచనలు కాంగ్రెస్‌లో చేరడంతో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ కౌన్సిలర్లు అయా ్యరు. బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్లు డిసెంబర్ 13న సమావేశమై చైర్మన్‌పై అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోగా ఆయన ఎన్నికల అధికారిగా హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ ్వర్‌రెడ్డిని నియమించారు. ఆర్డ్డీవో జనవరి 11న అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయాలని కౌన్సిలర్లకు నోటీసులు అందజేశారు. చైర్మన్ జయబాబు కోర్టును ఆశ్రయించడంతోతిరిగి కౌన్సిలర్లు మరోసారి జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోగా జిల్లా కలెక్టర్ ఈనెల 23న, నేడు అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఈనెల 6న నోటీస్‌లుఅందజేశారు. నేడు నిర్వహించిన సమావేశానికి హాజరైన 13 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా అవిశా ్వస తీర్మానానికి మద్దతు తెలపడంతో చైర్మన్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది. అవిశ్వాసంపై కౌన్సిలందరు ఏకతాటిపై ఉండటంతో చైర్మన్ ఏకాకిగా మిగిలి సమావేశానికి హాజరు కాలేదు. గత రెండురోజులుగా కౌన్సిలందరు శిభిరానికి తరలివెళ్లి నేడు నేరేడుచర్లకు చేరుకోగా నేరేడుచర, పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రదర్శనగా మున్సిపాల్టీ కార్యాలయం వరకు చేరుకున్నారు. అవిశ్వాస సమావేశం అనంతరం కౌన్సిలర్లు సమావేశ మందిరంనుండి వెలుపలికి వచ్చి విజయసంకేతాన్ని చూపారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత ్సంతో బాణసంచా పేల్చగా కార్యకర్త అరిగెల రవి చేతిలో బాంబు పేలడంతో చేతికి తీవ్ర గాయమైంది. నేరేడుచర్ల ఎస్ఐ పి.పరమేష్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్త్ నిర్వహించగా ఎలాంఇ అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

# జననం తప్ప మరణంలేని మహాయోధుడు... నేతాజీ

### - సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు ధనుంజయనాయుడు



***నేరేడుచర్లటౌన్ జనవరి 23 ప్రభాతవార్త***

జననం తప్ప మరణంలేని మహాయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్‌అని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు అన్నారు. మంగళవారం నేరేడుచర్లలో జరిగిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన వీరయోధుడని, రెండుసార్లు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా ఎని ్నకైనప్పటికీ గాంధీజితో వచ్చిన సిద్ధాంత విభేదాలతో రాజీనామా చేసి సాయుధ పోరాటం ద్వారా మాత్రమే బ్రిటిష్ వాళ్లను దేశం నుంచి వెళ్లగొట్టాలని ఆజాద్ హింద్‌ఫౌజ్ నిర్మించి ప్రపంచ దేశాలను చుట్టబెట్టి సైనా ్యన్ని నిరి ్మంచుకొని బ్రిటిష్ వారిపై యుద్ధాని ్న ప్రకటించి అనుమానాస్పదస్థితిలో తైవాన్‌లో విమాన ప్రమాదంలో మరణించిన అసమాన ధీశాలి అని ఆయన గుర్తు చేశారు. ఆజాద్ హింద్ పౌజ్‌ను స్థాపించి ప్రజలను ఏకంచేసి భారతదేశాన్ని దాస్యశృంఖలాల నుండి విముక్తి చేయడానికి అవిశ్రాంతంగా పోరాడిన అలుపెరగని కిరణమని, తాను దేశ స్వాతంత్ర్యంలో పాల్గొని ఎందరో యువకులకు ఆదర్శంగా నిలిచాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్య.కా.సం.జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, నాయకురాలు నూతనగంటి నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మండల ఎంపిటిసిలతో సమీక్ష సమావేశం



***హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 23 ప్రభాతవార్త***

హుజూర్‌నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన బ్లాక్ పంచాయితీ డెవలప్‌మెంట్ ప్లాన్ 2024-25 ఆర్థిక సంవత్సరం ప్రణాళిక రూపొందించుటకు హుజూర్‌నగర్ మండల ఎంపిటిసిలతో సంయుక్త సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఎంపిటిసిలు ప్రతిపాదించిన పనులు గుర్తించి వాటికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అదేవిధంగా గతంలో చేసిన 15వ ఆర్థిక సంఘం పనుల కు బిల్లులు చెల్లించుటకు ఎంపిపి, మండల ఎంపిటిసిలు ఏకగ్రీవంగా తీర్మానంతో ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడివో లావణ్య, ఎంపిటిసిలు ముడెం గోపిరెడ్డి, చీకూరి రాజారావు, మచ్చ వెంకటేశ్వర్లు, రణపంగు కాశమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# గణిత పోటీల విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ



***నేరేడుచర్లటౌన్ జనవరి 23 ప్రభాతవార్త***

తెలంగాణ గణిత ఫోరం సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండల స్థాయి గణిత ప్రతిభ పోటీ పరీక్షలను మంగళవారం నిర్వహించారు. ఈ మండల స్థాయి గణిత ప్రతిభ పోటీ పరీక్షలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు లయన్ ్స క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధులు పరీక్ష ప్యాడ్‌లను, ధృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు గణితంలో మంచి నైపుణ్యాలతోజిల్లా స్థాయిలో కూడా ర్యాంక్‌లను సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు గణితంలో మంచి మెలకువలు నేర్చుకొని జిల్లా స్థాయిలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్ ఎంజెఎఫ్ కట్ట శ్రీనివాసరెడ్డి, సభ్యులు మాతంగి సైదులు, ఉపాధ్యాయులు కట్ట వెంకటేశ్వరరావు, నాగండ్ల నర్సింహారావు, నరసాకుమారి, భవాని, మాధవి, అశోక్, సురేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

***మేళ్లచెరువు జనవరి 23 ప్రభాతవార్త***



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆలయ చైర్మన్ వర్రా వెంకటరెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నానని, మహాశివరాత్రి జాతర చాలా గొప్పగా జరిపించామని, ఆలయ అభివృద్ధిలో ఒక భక్తుడిగా తన సహాయసహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. తదుపరి చైర్మన్ పదవికి రాజీనామా చేసి రాజీనామాపత్రాన్ని కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డికి అందజేశారు. ఈ సమావేశంలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

***మేళ్లచెరువు జనవరి 23 ప్రభాతవార్త***

స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసాపారాయణములు, సింధూరంతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, హారతులు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

పెన్‌పహాడ్,23జనవరి,(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 10వ తరగతి విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్టడీ మెటీరియల్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నకిరెకంటి రవి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల్లో ఉపయోగపడే విదంగా అన్ని సబ్జెక్టులు ఒకే బుక్కులో పొందుపరిచిన ఆల్ ఇన్ వన్ మెటీరియల్ కస్తూరి ఫౌండేషన్‌వారు విద్యార్థులకు అందించడం అభినందనీయమని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కస్తూరి ఫౌండేషన్ సభ్యులు దేవరకొండ జనార్ధన్ మాట్లాడుతూ కస్తూరి ఫౌండేషన్ అధ్యక్షులు కస్తూరి చరణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అదేవిదంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఫౌండేషన్ తరుపున సహకారాలు అందిస్తామని ,ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కంచర్ల రామకృష్ణ, ఎలకపల్లి మహేష్, మన్నె శ్రీదేవి, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

పెన్‌పహాడ్,23జనవరి,(ప్రభాతవార్త):





మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు మండల స్థాయిలో నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి.ప్రమీల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాజిపురం ఆదర్శ పాఠశాలలో చదువుతున్న, సూర్యాపేట జిల్లాకు చెందిన గట్టు విక్రమ్ కుమారుడు గట్టు హర్షవర్ధన్ 25 మార్కులకుగాను 19 మార్కులతో ప్రథమ స్థానం, గ్రామానికి చెందిన తండు జానకి రాములు కుమార్తె వంశిక ద్వితీయ స్థానం పొందారని,అదేవిదంగా ఈ నెల 27వ తేదీన నిర్వహించబోయే జిల్లా స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టుకు అర్హత పొందారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, గణిత సబ్జెక్ట్ బోధన అందించిన గణిత ఉపాధ్యాయులను అభినందించారు.

## విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలి

నూతనకల్,23జనవరి,(ప్రభాతవార్త):



విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని మండల విద్యాధికారి రాములు నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గణిత శాస్త్రానికి సంబంధించిన టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించగా, కార్యక్రమానికి ఎంఈవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులలో ఆసక్తిని గుర్తించి వారిని ఆ రంగంలో అభివృద్ధి చెందడానికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అయోధ్య, పులుసు శ్రీనివాస్, పంతంగి శ్రీనివాస్, వెంకటేష్, మధుసూదన్ రెడ్డి, మల్లయ్య, పివిఆర్ చారి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుంటూరు కారం సినిమాలో విలన్లకు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడాన్ని తీవ్రంగా ఖడిస్తున్నాం

నూతనకల్,23జనవరి,(ప్రభాతవార్త):



మహేష్‌బాబు కథనాయకుడుగా విడుదలైన గుంటూరు కారం సినిమాలో విలన్లకు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టి వారి పాత్రలను చెడు చూపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పిడిఎస్‌యు జిల్లా నాయకులు పిడమర్తి భరత్ అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసభ్యకరంగా రాసిన మడత కుర్చీ బూతు పాటను తక్షణమే సినిమాలోనుండి తొలగించాలని, , సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్‌కు మతి భ్రమించిందని, ప్రపంచ కమ్యూనిస్టు విప్లవకారులు మార్టిన్ మహోపాధ్యాయుల పేర్లను ఈ సినిమాలో విలన్‌సకి పెట్టి సమాజానికి తప్పుడు అవగాహన కల్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, కారల్ మార్క్స్ ప్రపంచానికి కమ్యూనిజాన్ని పరిచయం చేసిన వ్యక్తని, శ్రామిక వర్గ సిద్ధాంతం దాస్ కాపిటల్ రచించి ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక వర్గాన్ని విముక్తి చేయడానికి తన జీవితాన్ని ధారపోశారని అన్నారు. అలాగే కామ్రేడ్ లెనిన్ మార్క్స్ జంతో రష్యా దేశంలో విప్లవాన్ని విజయవంతం చేశాడని, దోపిడి, పీడన,అణచివేత లేని సోషలిస్టు సమాజాన్ని ఏర్పరిచాడని, అలాంటి మహానేతల పేర్లనను గుంటూరు కారం సినిమాలో విలన్స్‌కి పెట్టడం తీవ్రమైన అభ్యంతరకరం అన్నారు. సినిమాలో అసభ్యకరంగా రాసిన మడతకుర్చీ బూతు పాటను పెట్టడాన్ని పిడిఎస్‌యు తీవ్రంగా వ్యతిరేకిస్తోందని,డైరెక్టర్ త్రివిక్రమ్ , హీరో మహేష్‌బాబు చేసిన ఈ ఘోరమైన తప్పిదానికి భేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పి, వీటిని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రహీం, సంతోష్, మల్లేష్, రమేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.




## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మేళ్లచెరువు జనవరి 23 (ప్రభాతవార్త)

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం 5 కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్య క్రమాల్లో తహసిల్దార్ జ్యోతి, రవీందర్, వాసుదేవరావు, శశిధర్, లబ్దిదారులు సలీమా, అమీనా, అస్రా, కేజీత, కోటమ్మతోపాటు లబ్దిదారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకములు

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 23 (ప్రభాతవార్త



మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో మంగళవారం క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. గంధసింధూరం, పానకం, వడపప్పు, నారికేళం, పులిహోర, ప్రసాదనివేదనములతో పూలదండ అలంకరణతో స్వామివారికి 13వ పూజాకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి. లక్ష్మణ్‌రావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, పరవస్తు శ్రీనివాసాచారి, చిమట సోమలింగం, వేదుల శ్రీనాధ్, విశ్వనాధ్, పులిపాటి వెంకటేశ్వర్లు, సుజాత, ఎరగాని పూర్ణ, నక్కబాయమ్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 23 (ప్రభాతవార్త




స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ పాలకులను గడగడలాడించిన వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోటు జయవాణిదేవి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జయవాణి మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో బ్రిటీష్ పాలకులకు సింహస్వప్నంలా నిలిచి ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్‌ను స్థాపించి నాడు యువతలో స్వాతంత్ర్య భావజాలాన్ని కలిగించిన గొప్ప దేశభక్తుడు చంద్రబోస్ అనికొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం గొప్పదని, ఆయన ఇచ్చిన పిలుపుతో ఎంతో మంది భారతీయులు ఆజాద్ హింద్ ఫౌజ్‌లో చేరి స్వాతంత్ర్య సాధన కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, ప్రసాద్, విజయ లక్ష్మి, దీనారాణి, ఆస్మా, శైలజ, శేషగిరి, అన్వేష్, వసంతరావు, జనార్ధన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శేఖర్, మున్నీ, నాగేశ్వరరావు, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు

మాడ్గులపల్లి, జనవరి 23 (ప్రభాతవార్త):

మండలంలోని చెర్వుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పి.రజని, జే.నాగమణిలు పాల్గొని మాట్లాడుతూ ఆడపిల్లలు సమాజానికి మణిహారం లాంటివారని, ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలన్నారు. చైల్డ్ లేబర్ విధానాఙ చైల్డ్ మార్యేజ్, వ్యవస్థను నిర్మూలించాలని ఆడపిల్లలు మానసికంగా, శారీరకంగా ఎదగాలంటే పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఆడపిల్లలు యోగా, కరాటే రంగాలల్లో శిక్షణ పొందాలని మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు అప్రమత్తంగా ఉండాలని ఉంటామని పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్



ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు ఉమా, అరుణ, అంగన్‌వాడీ టీచర్స్ రాజ్యం, అరుణ, కిషోరా బాలికలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డిని విమర్శించే స్థాయి జగదీష్‌రెడ్డికి లేదు

*నల్లగొండ అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త:*



రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని విమర్శించే స్థాయి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి లేదని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి యువసేన జిల్లా అధ్యక్షుడు మామిడి కార్తీక్, ప్రధాన కార్యదర్శి పాదం అనిల్ తెలిపారు. మంగళవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నివాసంలో వారు విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండుసార్లు మంత్రిగా ఉన్న జగదీష్‌రెడ్డి జిల్లా అభివృద్ధికి చేసింది ఏమీ లేదన్నారు. సంక్షేమ పథకాలు సొంత పార్టీ నాయకులకే ఇప్పించుకున్నాడని విమర్శించారు. విద్యా, విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేసిన జగదీష్‌రెడ్డి పేదలకు ఇండ్లు కట్టించిన దాఖలాలు లేవని జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ఆరోపించారు. తెలంగాణరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేక జగదీష్‌రెడ్డి విమర్శలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జూలకంటి సైదిరెడ్డి, రంజిత్ కుమార్, సిద్ధార్థ పాల్గొన్నారు.

## చందుపట్లలో శ్రీరాములవారి ఊరేగింపు

*నకిరేకల్, జనవరి 23,ప్రభాతవార్త*



అయోధ్యలో బాల రాముని (శ్రీరాముని) ప్రతిష్టాపన సందర్భంగా సోమవారం చందుపట్లలోని'శ్రీరామ్ నగర్ '(ఎస్సీ కాలనీ) నుండి ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న. ఊరేగింపు ఉత్సవాలు ఎస్సీ కాలనీ నుండి ప్రారంభమై వడ్డెర కాలనీ, ఎస్టి కాలనీ, మెయిన్ బజార్ మీదుగా శివాలయం, లక్ష్మీ నరసింహ ఆంజనేయ స్వామిగుడి దగ్గర నుండి రామాలయం వరకు కన్నుల పండుగ గా గ్రామంలో రామ నామ స్మరణతో అత్యంత వైభవంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఆలయానికి చేరుకున్న భక్తులు అయోధ్యలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని స్క్రీన్ మీద తిలకించి భక్తి పారవశంతో పరవశించిపోయారు. ఈ కార్యక్రమం శ్రీ అయోధ్య రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్టు చందుపట్ల శాఖ వారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దాతల సహకారంతో ఏర్పాట్లు చేయడంతో పాటుగా ప్రతిష్ట అనంతరం వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రామాలయ చైర్మన్ మేడవరపు కిషన్‌రావు,బండ పాలెం శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ చైర్మన్ మారం మీనా రెడ్డి దంపతులు,శివాలయం చైర్మన్ పుట్ట నాగయ్య, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ చంద్రరావు, మాజీ ఎంపిటిసిలు గోనే నరసింహారావు, పుట్ట సరిత సత్యనారాయణ, గ్రామ పెద్దలు కొప్పు సత్తయ్య, మంగలి పల్లి వెంకటయ్య, యానాల శ్రీనివాసరెడ్డి ,టంగుటూరి సైదులు జలంధర్ రావు, దోరేపల్లి మధు, బెజవాడ లక్ష్మీనారాయణ, కోటగిరి రాధాకృష్ణ చింతమల్ల వెంకటేష్, రామ్ నారాయణ, కృష్ణమూర్తి ,జుర్రీ గల వెంకన్న వారి బృందం,గంజి లక్ష్మీనారాయణ మోర్సు నరసింహ తాడువాయి శేఖర్ పుట్ట జానయ్య పసునూరి సైదులు పుట్ట వెంకన్న చేగోని నాగరాజు బుడిగే మహేష్‌అంబటి ఎల్లేష్ పాల్గొన్నారు.

# కేంద్రంలో అధికారంలోకి వచ్చేది బిజెపి ప్రభుత్వమే

### ఇండియా కూటమి అయోధ్య ఉత్సవాలను బహిష్కరించడం అవివేకం

*నల్లగొండ అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త:*




కేంద్రంలో మళ్లీ బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని దేశవ్యాప్తంగా సుమారు 360 ఎంపి సీట్ల నుండి 400 సీట్ల వరకు బిజెపి గెలుచు కుంటుందని బిజెపి జాతీయ నాయకులు డాక్టర్‌బూర నర్సయ్య గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం నల్లగొండలోని బిజెపిజిల్లా కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయోధ్యలో న భూతో, న భవిష్యత్తు అన్నట్లుగా రామాలయంలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన జరిగిందని, దేశవ్యాప్తంగా ఈ కార్య క్రమాలను తిలకించిన ప్రజలు సంబరాలు ఘనంగా నిర్వహించారని భవ్య దివ్య రామాలయాన్ని దర్శించడానికి ప్రజలు ఉత్సాహపడుతున్నారన్నారు. హిందూ ధర్మాన్ని ప్రధాన మంత్రి మోడీ విశ్వధర్మంగా వ్యాప్తి చెందడానికి కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణలో 10 నుండి 12 సీట్ల వరకు బిజెపి గెల్చుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో 9.30లక్షల కోట్లతో అభివృద్ధి పనులు చేసిందన్నారు. జాతీయ రహదారులు, పరిశ్రమలు, పారిశ్రామిక పార్కులు, కేంద్రీయ విద్యాలయాలు వంటి అనేక అభివృద్ధి పనులు చేసిందన్నారు. అయోధ్యలోని రామాలయం సందర్శించడానికి భువనగిరి నల్లగొండ నుండి బిజెపి పార్టీ ప్రత్యేక రైలు ఏర్పాటు చేసిందని ఆసక్తి ఉన్న కార్యకర్తలు నాయకులు ప్రజలు ఈనెల 12న భువనగిరి, 14 నల్లగొండ నుండి రైలునేరుగా అయోధ్య వెళ్తుందని తెలిపారు. కేవలం రూ.1900లతో రైలు చార్జీలతోపాటు అయోధ్యలో వసతి, దర్శనము, భోజన వసతి కల్పిస్తున్నామని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వర్షిత్‌రెడ్డి, బండారు ప్రసాద్, ముత్యాలరావు, దర్శనం వేణు, పెరిక మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్

*నల్లగొండ అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త:*



కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పోరేటు అనుకూల విధానాలు, మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బందును విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో సిఐటియు, నల్లగొండ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న రైతులు కార్మికుల సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాలేదని ఆరోపించారు. భారతదేశం వెలిగిపోతుంది.అచ్చేదిన్ ఆగయా ఆత్మ నిర్భయ భారత్, మేకింగ్ ఇండియా అనే మోసపూరిత నినాదాలు ఇవ్వడం తప్ప జరిగిందేమీ లేదని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికులను కట్టుబానిసలుగా చేస్తుందని ఆరోపించారు. 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తుంది. కనీస వేతనం 26వేలు ఇవ్వడానికి ముందుకు రావడంలేదని ఆరోపించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కానుగు లింగస్వామి, జిల్లా కమిటి సభ్యులు భీమగాని గణేష్,పోలె సత్యనారాయణ, అద్దంకి నర్సింహ్మ, సలివోజు సైదాచారి, సాగర్ల యాదయ్య, నల్లగొండ టౌన్ రూరల్, తిప్పర్తి కనగల్ మండల సిఐటియు వివిధ రంగాల కార్మికులు మంత్రాల మంగమ్మ, కత్తుల యాదయ్య, పోలగోని యాదమ్మ, ఆవురేశ్ మారయ్య, కట్ట శంకరయ్య, సుంకరబోయిన వెంకన్న, గాదె యాదయ్య, ఏర్పుల జ్యోతి, భీమనపల్లి శంకర్, యం.లింగస్వామి, నారబోయిన సత్యనారాయణ, ధనమ్మ, సునీత, కోటిరెడ్డి, నర్సింహ్మ, రమేష్, రుమానా, బేగం, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్‌చంద్రబోస్ పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలి

### మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్



**నల్లగొండ అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాట స్ఫూర్తిని భావి తరాలకు తెలియజెప్పాలని మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ తెలిపారు. మంగళవారం జనగణమన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి,జాతీయ గీతాలాపన తృతీయ వార్షికోత్సవ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో దేశంలో మొట్టమొదటి సారి ఆజాద్ హింద్ ఫౌజ్ ఆర్మీ ఏర్పాటు చేసి స్వాతంత్ర కోసం అహర్నిశలు పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కర్నాటి విజయ్ కుమార్ నల్లగొండ ఆర్‌డిఓ రవి మాట్లాడుతూ వివేకానందుడు సుభాష్‌చంద్రబోస్‌కు మార్గదర్శకుడని కొనియాడారు. నిత్య జాతీయ గీతాలపన తృతీయ వార్షికోత్సవంతో పాటు నిత్య జాతీయ గీతాలపన నల్లగొండ వన్‌టౌన్ ఏరియా విస్తరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న పాండిచ్చేరి మాజీ ప్రధాన కార్యదర్శి చొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ జైహింద్ అనే నినాదం రూపకర్త సుభాష్‌చంద్రబోసేనని అన్నారు. ఇరవయ్యేళ్లకే దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన ఇండియన్ సివిల్ సర్వీసెస్‌కు ఎంపికై దేశ సేవకోసం తన పదవిని తృణప్రాయంగా వదులుకున్నారని అన్నారు. భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ అహింసా వాదంతో స్వాతంత్ర్య ఉద్యమం నడిపిన నేతాజీ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మదన్మోహన్ గుప్తా, అదనపు ఎస్పీ విఠల్‌రెడ్డి, జనగణమన ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి కొలనుపాక రవికుమార్, సహాయ అధ్యక్షులు దోసపాటి శ్రీనివాస్, చందా శ్రీనివాస్, పోలా జనార్థన్, నాగేందర్, శ్యాంసుందర్‌రెడ్డి, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బుడుమ ఆద్య



**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేటకు చెందిన బుడుమ ఆద్య అయోధ్య శ్రీ రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాజాపేటలో సోమవారం నిర్వహించిన కలశాల ఊరేగింపు, పల్లకి సేవలు కార్యక్రమంలో చిన్నారి బుడుమ ఆద్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తన తాత బుడుమ సత్యనారాయణ, నానమ్మ పద్మ, నాన్న నవీన్, అమ్మ దివ్య, బాబాయిలు నిశాంత్, యశ్వంతు, పిన్ని మానసలు ప్రత్యేక శ్రద్ధతో ఈ అయోధ్య ఆలయ నమూనాను తయారు చేశారు. సోషల్ మీడియాలో ఈ వీడియో చక్కర్లు కొడుతూ అనేక మంది అభిమానం పొందింది. తమ్ముడు అగస్త్య రామ్ బాల రాముని వేషా ధారణ, అక్క ఆద్య అయోధ్య ఆలయ నమూనాతో అందరి మన్ననలు పొందారు.

## ఎన్నికలకు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలి

### నిరంతర నిఘా ఉండాలి... వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర ఎన్నికల అధికారులు



**ప్రభాతవార్త, సూర్యాపేట**

జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న సమయ ంలో డబ్బు, మద్యం పంపిణీ, పట్టుకున్న నగదు మద్యం వివరాల నిర్వహణకు ఎన్నికల సీజర్ మానిటరింగ్ సిస్టమ్(ఈఎస్ ఎంఎస్)ను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పంకజ్, సంతోష్ తెలిపారు. మంగళవారం ఢిల్లీ నుండి జిల్లా ఎన్నికల అధికారులతో వారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా సీజ్ చేసే నగదు, మద్యం వివరాలను ఈఎస్ఎంఎస్ పోర్టల్‌లో మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయవచ్చని, డేటా నిర్వహణ జిల్లా ఎని ్నకల అధికారులు, రాష్ట్ర సీఈవోలు, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల పాత్ర తదితర అంశాలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాల సీఈవోలు, జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వారు తెలిపారు. నగదు, మద్యంకు సంబంధించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో 25 ఏజెన్సీలను గుర్తించినట్లు అందులో భాగంగా అనసరించాల్సిన పద్దతులు, ఎఫ్ఎస్‌టి బృందాలు, వ్యయ నిర్వహణ కమిటీలు యాప్ ద్వారా డేటా నమోదు, జిల్లా అధికారుల బాధ్యతలు, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారుల బాధ్యతలు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల్లో నగదు, మద్యం సీజ్ చేసిన తరువాత విడుదలకు సంబంధించిన వివరాలను సైతం యాప్‌లో పొందుపర్చనున్నట్లు వారు తెలిపారు. అంతే కాకుండా నగదుకు సంబంధించి క్యూఆర్ కోడ్‌ను అభివృద్ది చేయనున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా గత ఎన్నికలలో రూపొందించిన క్యూఆర్ కోడ్‌ను 1.38 లక్షల మంది వినియోగించుకోవడం జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన అనంతరం ఈ యాప్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు వారు వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్లు సిహెచ్. ప్రియాంక, ఎ. వెంకటరెడ్డి, నోడల్ అధికారి సతీష్‌కుమార్, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి జనవరి 23 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చె న్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ

**మునుగోడు జనవరి 23 ప్రభాతవార్త**

మునుగోడు పోలీస్‌స్టేషన్‌ను నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్ఐని ఆదేశించారు. సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవా లని, ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలని స్టేషన్ ఆవరణలో పరేడ్ నిర్వహించారు. తదనంతరం పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటయ్య, ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ ్బంది పాల్గొన్నారు.



## నేడు మున్సిపల్ వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం

### క్యాంప్ రాజకీయాలలో అవిశ్వాసం కోరుతున్న కౌన్సిలర్లు

### అవిశ్వాస తీర్మానం నెగ్గడం ఖాయమేనా..

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 23 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌పై ఎట్టకేలకు అవిశ్వాస తీర్మానం పెట్టడానికి అనుమతి రావడంతో బుధవారం ఈ విషయంపై ఆర్డీవో అధ్యక్షతన ఓటింగ్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత కొంతకాలంగా హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జకు ్కల నాగేశ్వరరావుపై బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొంత మంది కౌన్సిలర్లు, కాంగ్రెస్ కౌన్సిలర్లతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి అవిశ్వాసం పెట్టాలని వినతిపత్రం ఇవ్వడం విదితమే. గత కొంతకాలంగా బిఆర్ఎస్ పార్టీలో అసమ్మతి మొదలై చివరకు అవిశ్వాస తీర్మానంకు దారి తీయడం జరిగింది. అయితే అవిశ్వాస తీర్మానం విషయంలో అప్పటి అధికార పార్టీ ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అసమ్మతి నేతల అవిశ్వాసానికి అడ్డుకట్టవేసి వారిని అవిశ్వాసాన్ని పెట్టకుండా చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి అసమ్మతి రాజకీయాలు మళ్లీ మొదలయ్యాయి. బిఆర్ఎస్ పార్టీకి చెందిన అనేక మంది అసమ్మతి కౌన్సిలర్లు ఆ పార్టీకి రాజీనామా చేసి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో మళ్లీ అవిశ్వాసం కోరుతున్న నేతలు పావులు కదిపి చివరకు అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు అనుమతి తెచ్చుకోవడం గమనార్హం. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీలో సైతం వైస్ చైర్మన్ పదవి కోసం ఆ పార్టీ నేతలు నాకే కావాలంటూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఎవ రికి వారుగా లాబీయింగ్ చేసినట్లుగా తెలిసింది. పార్టీలో ఉన్న ముగ్గురు నేతలు ఈ పదవికి పోటీ పడుతున్నట్లు తెలిసింది. ఈ దిశలో వైస్ చైర్మన్ పదవిని ఆశిస్తు న్న ఒక నేత మెజార్టీ కౌన్సిలందరినీ క్యాంప్ రాజకీయంలో భాగంగా విజయవాడ తరలించినట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. క్యాంప్‌కు వెళ్లిన కౌన్సిలర్‌లంతా ఓటింగ్ రోజు నేరుగా మున్సిపాల్టీకి వచ్చే విధంగా నాయకులు ప్రణాళిక రూపొందించినట్లు నేతలు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా మెజార్టీ కౌన్సిలర్లు అసమ్మతిగా ఉండటం వల్ల అవిశ్వాసం నెగ్గి వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి తప్పేలాలేదు.







# పోచంపల్లి ఇక్కత్ నకిలీ చీరల వ్యాపారం

### నకిలీ చేనేత చీరలు అమ్ముతూ పట్టుబడ్డ చేనేత వ్యాపారస్తులు

### 12 షాపులలో సోదాలు చేసి నోటీసులు పంపించిన విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు

### నకిలీ చీరలు అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### పోచంపల్లి చేనేత కార్మికుల డిమాండ్





**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

భూదాన్ పోచంపల్లిలో మంగళవారం విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు పోచంపల్లి చేనేత ఇక్కత్ వస్త్రాల వస్త్ర దుకాణాలపై అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో దాదాపుగా 12 దుకాణాలు నకిలీ చేనేత ఐక్కత వస్త్రాలను అమ్ముతున్నారని గుర్తించచన అధికారులు డిప్యూటీ డైరెక్టర్ స్టేట్ లెవెల్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ ఎం.వెంకటేశం, యాదాద్రి జిల్లా సహాయ సంచాలకులు విద్యాసాగర్, ఏడీ జయరాజ్, డీవోలు ప్రసాద్, ప్రవీణ్, సంధ్య, ఏడీఓలు అనిల్ సాయి, షకీల్ సుమారు 12 తనిఖీలు చేశారు. 28 శాంపుల్ సీజ్ చేశారు. చేనేతలోని ప్రింటెడ్ మరమగాలపై తయారు చేస్తున్న చేనేత వస్త్రాలను స్వాధీన పరుచుకుని 12 షాపుల యజమానులకు నోటీసులు జారీ చేశారు. చేనేత పరిరక్షణ చట్టం సెక్షన్ 6 ప్రకారం పేరుకు నోటీసులు జారీ చేశామని తెలిపారు. నకిలీ చేనేత వస్త్రాలు అమ్ముతున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. చేనేత వస్త్రాలు తయారీ కేంద్రం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పుందిన పోచంపల్లిలో నకిలీ చేనేత వస్త్రాలు పట్టుబడ్డటం పట్ల చేనేత కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కాలం నుండి వేల కోట్ల రూపాయల వ్యాపారం జరిగినట్లు అధికారులు గుర్తించారు. దీనిపై పూర్తిగా విచారణ జరిపించి మరొకసారి నకిలీ చేనేత వస్త్రాలు అమ్మకాలు జరగకుండా చూడాలని చేనేత కార్మికులు కోరుతున్నారు. పోచంపల్లిలో ప్రపంచవ్యాప్తంగా చేనేత వస్త్రాలకు గొప్ప పేరు ప్రఖ్యాతలు కలిగి ఉన్న కేంద్రంలోనే నకిలీ చేనేత వస్త్రాలు దొరకడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది.

